నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్-ములుగు
సోమవారం అక్టోబర్ 21, 2024

కానిస్టేబుల్ వనితకు ఎస్సై సన్మానం



నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట పోలీస్ స్టేషన్లో ఉమెన్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న వనిత డీఎస్సీలో పరీక్ష రాసి టీచర్ ఉద్యోగం సాధించింది ఈ సందర్భంగా వనితను ఆదివారం పోలీస్ స్టేషన్‌లో ఘనంగా సన్మానం చేసి అభినందనలు తెలిపారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ కషి,పట్టుదల ఉంటే ఈ ప్రపంచం లోసాధించ లేనిది అంటూ ఏది సిబ్బంది వుండదని,పోలీస్ వృత్తి నుండి ఉపాధ్యాయ వత్తిని చేపట్టడం హర్షనీయమని అన్నారు. ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ సర్జన్స్ ఆఫ్ ఇండియా చైర్మన్‌గా మోహన్ దాస్



నవతెలంగాణ-నర్సంపేట

తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ సర్జన్స్ ఆఫ్ ఇండియా చైర్మన్‌గా నర్సంపేట ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ డీ.మోహన్‌దాస్ ఎంపికైయ్యారు. ఈ మేరకు హైదరాబాద్‌లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఏఎస్ఐ పదొవ కాన్ఫరెన్స్‌లో చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. 2024-2025 సంవత్సరానికి గాను డాక్టర్ మోహన్‌దాస్ ఈ పదవీలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జనరల్ సర్జన్స్ అసోసియేషన్, అకడమిక్, వర్క్‌షాపు కార్యకలాపాలకు ఇన్‌చార్జ్‌గా కొనసాగనున్నారు. ఈ సందర్భంగా కాన్ఫరెన్స్‌లో అసోసియేషన్ బాధ్యులు, వైద్యులు పుష్పగుచ్చం అందజేసి అభినందించారు.

సామిల్ టింబర్ డిపోను ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ- నెక్కొండ

నెక్కొండలోని తెలంగాణ తల్లి కూడలిలో సామిల్ టింబర్ డిపోను ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదివారం ప్రారంభించారు. మండలంలోని బొల్లికొండకి చెందిన కాంగ్రెస్ నాయకులు కాసోజు భీష్మచారి టింబర్ ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మరెడ్డి సుధాకర్ రెడ్డి, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, బొల్లికొండ మాజీ సర్పంచ్ బానోత్ శ్రీధర్, చందూలాల్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు రామరపు శిరీషరాము, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లి సుబ్బారెడ్డి పాల్గొన్నారు.



పనీ పాటా లేక బీఆర్ఎస్ నాయకుల ధర్నాలు

నవతెలంగాణ-పర్వతగిరి

పనీ పాటా లేకుండా బీ ఆర్ ఎస్ నాయకులు ధర్నాలు,రాస్తారోకో లు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్ విమర్శించారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ఆరు గ్యారెంటీ అమలు చేస్తున్నామని, అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు.బీఆర్ఎస్ సన్నాసులు మా ప్రభుత్వపై బురదజల్లే కార్యక్రమం మొదలుపెట్టారని విమర్శించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు సునీల్ రావు,సొసైటీ డైరెక్టర్ గంగాధర్ రావు, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు భాస్కర్ నాయక్,టౌన్ అధ్యక్షులు కుసం రామచందర్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



డిపో మేనేజర్ చేయూత

నవతెలంగాణ- పర్వతగిరి

మండలంలోని వడ్లకొండకు చెందిన ఆర్టీసీ మెకానిక్ మల్యాల రవి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందగా తొర్రూర్ ఆర్టీసీ డిపో వారు ఆదివారం వడ్లకొండలో ఆయన భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు దహన సంస్కారాల కింద రూ.20 వేలను తొర్రూరు డిపో ఎం ఎఫ్ విజయ్ కుమార్, ఏ ఎం ఎఫ్ సమద్ ,ఎల్ హెచ్ గోపాల్ రెడ్డి, మెకానిక్ లు రత్నాకర్, చారి, భరత్, కుమార్, శీను, మంగీలాల్ పాల్గొన్నారు.



ఓపెన్ స్కూల్ తరగతులు ప్రారంభం

నవతెలంగాణ-కాశిబుగ్గ

మట్టేవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఏడి స్టడీ సెంటర్ లో ఓపెన్ స్కూల్ ప్రత్యక్ష తరగతులను ఆదివారం ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ మురాల శంకర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువు మానేసి, తిరిగి చదువుకోవాలనుకునే వారికి ఓపెన్ స్కూల్ ద్వారా ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు అందించారు. ఈనెల 31వరకు అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగుతుందన్నారు. మరిన్ని వివరాలకు 9951624126, 8919260409 గల నంబర్ లో సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో స్టడీ సెంటర్ ఇన్చార్జి కోఆర్డినేటర్ శ్రీనివాస్ రావు అసిస్టెంట్ కోఆర్డినేటర్ అజయ్ బాబు, రవీందర్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు

బాధిత కుటుంబానికి పీఏసిఎస్ చైర్మన్ పరామర్శ



నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని అన్నారం షరీఫ్ గ్రామానికి చెందిన కందికట్ల కేతమ్మ ఇటీవల మృతి చెందగా మృతురాలి కుటుంబ సభ్యులను ఆదివారం పర్వతగిరి పీఏసీఎస్ చైర్మెన్ ఎం మనోజ్‌కుమార్ పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట నాయకులు వీరన్న,యాకాంబరం, కృష్ణ, శివ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని దౌలత్ నగర్‌లో ఇటీవల అనారో గ్యంతో మరణించిన వడ్డే యాక లక్ష్మీ దశదిన కర్మ సంద ర్భంగా ఆదివారం కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ మండల అధ్యక్షులు బందెల వెంకటేశ్వర్లు, గ్రామ పార్టీ అధ్యక్షుడు కత్తుల వెంకన్న మతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమం లో నాయకులు దోనికె అశోక్, బొమ్మెర సుధాకర్, వర్ధన్నపేట నియోజకవర్గం జనరల్ సెక్రటరీ, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కత్తుల శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

గౌడ సంఘం నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-నల్లబెల్లి

మండలంలోని లంకాలపల్లి గ్రామంలో ఆదివారం గౌడ సంఘం నూతన కమిటీ ఎన్నిక నిర్వహించగా అధ్యక్షునిగా మోటపోతుల నరేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షుడిగా గడ్డమీద రత్నాకర్, కోశాధికారిగా సాంబయ్య, కార్యవర్గ సభ్యులుగా బాబు, మొగిలి, రాములు, బిక్షపతి, రాజును ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ గౌడ సంఘాన్ని ముందుకు తీసుకుపోవడం కోసం నా వంతు కషి ఎల్లవేళలా ఉంటుందని కులస్తులకు తెలియజేశారు.

ముగిసిన రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలు



నవతెలంగాణ కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ రెడ్డిపాలెం లోని ఇన్ ఫాంట్ జీసస్ కాన్వెంట్ హైస్కూల్ లో జరుగుతున్న 9వ రాష్ట్రస్థాయి ఇంటర్ డిస్ట్రిక్ట్ సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ ఛాంపియన్ షిప్ - 2024-25 పోటీలు ఆదివారంతో ముగిసాయి. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరైన సీఐలు కంప రవీందర్, పల్లె రాఘవేందర్ లు మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఓడినవారు గెలుపు కోసం కషి చేయాలన్నారు. అనంతరం పోటీలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించి, అభినందించారు. పోటీలలో మొదటి బహుమతి నిజామాబాద్, రెండవ బహుమతి మహబూబ్ నగర్ మూడవ బహుమతి మెదక్ జిల్లాల క్రీడాకారులు దక్కించుకున్నారు. బెస్ట్ కోచ్గా ఎస్.కె గుల్షన్ నిలిచారు. కార్యక్రమంలో సాఫ్ట్ బాల్ అసోసియేషన్ జాతీయ సహాయ కార్యదర్శి నవీన్ కుమార్ అసోసియేషన్ వరంగల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వీరగోని రాజ్ కుమార్, పూజారి అశోక్ కోశాధికారి భీమ గాని ముఖర్జీ పాఠశాల ప్రిన్సిపల్ మరియమ్మ, తదితరులు పాల్గొన్నారు.

సాగునీటి కోసం రైతన్నల అరిగోస

పలుగు పారా చేత బట్టి రైతులే కాలువ పూడిక తీసుకుంటున్న వైనం
ప్రాజెక్టు కాలువ పూడిక తీతను పట్టించుకోని అధికారులు



నవతెలంగాణ-వాజేడు

పాలెంవాగు ప్రాజెక్టు పూర్తయి సంవత్సరాలు గడుస్తున్న ప్రాజెక్టు నీటి కాలువ పూడిక తీయడంలో అధికారుల పట్టింపులేని కారణంగా ఆయకట్టు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాజేడు మండలం ఆరుగుంటపల్లి గ్రామ సమీపంలో వున్న రైతంగం కష్టాలు వర్ణణాతీతం. నీరు లేక పంట పొలాలు, మిర్చి, మొక్క జొన్న పంటలు ఎండి పోయే పరిస్థితి నెలకొంది. పాలెం ప్రాజెక్టు కాలువ నీటి కోసం ఎదురుచూసి, చేసేది ఏమి లేక ఆరుగుంటపల్లి గ్రామ ఆయకట్టు రైతులు పలుగు పార చేత బట్టి కాలువలో పూడికలు తీస్తున్నారు. కాలువ పూడిక పనులు చేపట్టాల్సిన కాంట్రాక్టర్లు ఈ రోజు రేపు అంటూ కాలయాపన చేస్తున్నారు. దీంతో కాలువలోకి నీరు రాక పంటలు ఎండి పోయే ప్రమాదం ఉండటంతో పాలెం ప్రాజెక్టు కాలువ నీటి సమస్యపై సంబంధిత అధికారులకు విన్నవించుకున్నా పట్టించుకోవడం లేదని రైతన్నలు ఆందోళన చెందుతున్నారు. పంటలు ఎండిపోకుండా ప్రత్యామ్నాయంగా నీటిని కాలువలోకి వచ్చేలా పూడిక తీసేందుకు ప్రాజెక్టు పనులు చేపట్టే కాంట్రాక్టర్లు డీజిల్ పేరుతో రైతుల నుండి రూ.25వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేయగా, పంటలు ఎండిపోతున్న పరిస్థితిని చూసి విదిలేని పరిస్థితిలో డబ్బులు ఇచ్చేందుకు ఒప్పుకునేందుకు సిద్ధపడినట్లు సమాచారం. జిల్లా అధికారులు స్పందించి పాలెం ప్రాజెక్టు కాలువ పూడిక తీసి రైతులను ఆడుకోవాలని కోరుతున్నారు.

కాలువ పూడిక తీసి పంటలకు నీరందించాలి



పాలెం ప్రాజెక్టు ప్రధాన కాలువ పూడిక తీయకపోవడంతో ప్రతి సంవత్సరం ఆరుగుంటపల్లి ఆయకట్టు రైతులు ఇబ్బందుల పడుతున్నారు, అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదు.

రైతు శ్యామల నాగేశ్వరావు (ఆరుగుంటపల్లి)

కళాకారులు కళలను ప్రదర్శించాలి

రాష్ట్ర అధ్యక్షులు ఆకుల సదానందం



నవతెలంగాణ-ములుగు

కళాకారులు వారి కలలను ప్రదర్శించాలని కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆకుల సదానందం తెలిపారు. ములుగు జిల్లా కేంద్రంలోని రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో తెలంగాణ రాష్ట్ర నాటక సమాజాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆకుల సదానందం,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మారేజోడు సదానంద చారి ఆధ్వర్యంలో ఆదివారం ములుగు జిల్లా నాటక సమాజాల నూతన శాఖ ఎన్నిక నిర్వహించారు. ములుగు జిల్లా అధ్యక్షులుగా పోరిక శ్యామల నాయక్,ప్రధాన కార్యదర్శిగా బుసిగొండ రవీందర్, గౌరవాధ్యక్షులు రామంచి రాణాప్రతాప్, కూరాకుల సమ్మయ్య,ఉపాధ్యక్షులు అమ్మ కుమారస్వామి,దాసి వనమాల, సహాయ కార్యదర్శి మిట్టరవి,కార్యదర్శులు కోడెం రాజయ్య,బానోతు బద్రునాయక్,కోశాధికారి బుసి గొండ రామస్వామి,కార్యవర్గ సభ్యులు జేరిపోతుల రామచంద్రం,గడ్డం జీవరత్నం,కొయ్యాడ లక్ష్మి,గడ్డం రజిత,గౌరవ సలహాదారులు చల్లగురుగుల మల్లయ్య,కూరాకుల శ్యాంసుందర్, కత్తుల ఐలయ్య, లావుడ్య జైలుసింగ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకొని ప్రమాణ స్వీకారం చేయించారు. రాష్ట్ర అధ్య క్షులు ఆకుల సదానందం మాట్లాడుతూ ములుగు జిల్లాలో కళాకారులు కనీసం మూడు నెలల కొకసారైన తమ తమ కళలను ప్రదర్శించాలని, నాటకాలను ప్రోత్సహించాలని, నూతన కళాకారులను తయారుచేయాలని,సీనియర్ కళాకారులు కొత్తగా పరిచయం అయిన కళాకారులను ప్రోత్సహించాలని కోరుతూ తెలంగాణ నాటక సమాజాల సమాఖ్య రాష్ట్ర సమాఖ్య తరపున ములుగు జిల్లా శ్యామల నాయక్ రాష్ట్ర కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.

'ఉద్యమ బంధు' ప్రకటించాలి



నవతెలంగాణ-పర్వతగిరి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఉద్యమ బంధును ప్రకటించాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు పోతు జ్యోతిరెడ్డి డిమాండ్ చేశారు. వర్ధన్నపేట మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉద్యమకారులు ఎదుర్కొన్న సమస్యలు అడిగి తెలుసుకుని అనంతరం మాట్లాడారు. తెలంగాణ ఉద్యమకారులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన ప్రతి ఒక్క హామీని నెరవేర్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల సాంబరావు, జిల్లా అధ్యక్షులు నందగిరి రజనీకాంత్, వరంగల్ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు నల్ల వంటలక్క, నియోజక వర్గ కన్వీనర్ రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి కౌడ గాని రజీరు,జిల్లా కార్యదర్శి అల్లి యాదగిరి, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు మహేశ్వరం వేణు,మండల అధ్యక్షులు ఎండీ అన్వర్, పట్టణ అధ్యక్షులు పులి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమ కారులను ఆదుకోవాలి

పార్టీల కతీతంగా తెలంగాణ ఉద్యమ కారులను కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకోవాలని పర్వతగిరి మండల కేంద్రంలో ఆదివారం ఉద్యమకారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నందగిరి రజినీకాంత్, ఆకుల సాంబారావు రాష్ట్ర ఉపాధ్యక్షులు కౌడగాని రాజీలు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్లి యాదగిరి కార్యదర్శి పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో పర్వతగిరి మండల ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు చల్లా వెంకన్న, కోశాధికారి రాజు, సహాయ కార్యదర్శి హరి కృష్ణ,ఎం డి గబ్బర్, శ్రీనివాస్, నాగరాజు, అ రాంబాబు, సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధి పేరిట డబ్బులు వసూలు

సంబంధం లేదన్న పంచాయతీ కార్యదర్శి

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన మల్లూరు గ్రామ పంచాయతీ పరిధిలోని మామిడి గూడెం ఇసుక క్వారీ నుండి ఇసుకను తరలిస్తున్న లారీల వద్ద గ్రామాభివృద్ధి పేరా కొంతమంది డబ్బులు వసూలు చేస్తున్నారని వారికి గ్రామ పంచాయతీకి ఎలాంటి సంబంధం లేదని సదరు పంచాయతీ కార్యదర్శి కిషన్ తెలిపారు. ఆదివారం సోషల్ మీడియా వేదికగా వెలుగు చూసిన ఈ వసూళ్ల పర్వం గురించి పంచాయతీ కార్యదర్శి కిషన్‌ను విలేకరులు ప్రశ్నించగా గ్రామపంచాయతీకి వారు వసూలు చేసిన డబ్బులకి ఎలాంటి సంబంధం లేదన్నారు. మామిడిగూడెంకు చెందిన కొంతమంది ఒక్కో లారీకి 100నుండి 200 రూపాయల వరకు ఇలా డబ్బులు వసూలు చేస్తున్నారని తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. విషయం తనకు తెలిసిన వెంటనే వారు వసూలు చేస్తున్న డబ్బులకు పంచాయతీకి సంబంధం లేదని గ్రామస్తులకు సంబంధిత ఉన్నతాధికారులకు తెలియజేసినట్లు వెల్లడించారు.

చర్యలు తీసుకుంటాం : ఎంపీఓ

ఉన్నతాధికారుల అనుమతులు లేకుండా గ్రామ అభివృద్ధి పేరా ఇసుక లారీల నుండి డబ్బులు సేకరిస్తున్న విషయంపై విచారణ జరిపించి తగిన చర్యలు తీసుకుంటామని ఎంపీఓ కిషన్ తెలిపారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా గ్రామం పేరు చెప్పి డబ్బులు వసూలు చేయడం చట్టారీత్యా నేరమన్నారు. ఉన్నతాధికారుల ఆదేశానుసారం అక్రమంగా డబ్బులు వసూలు చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

'కంటికి వెలుగు' చూపిస్తున్న భూక్యా జంపన్న ట్రస్ట్



నవతెలంగాణ-ములుగు

భూక్య జంపన్న ములుగు బీఆర్ఎస్ నియోజకవర్గ జిల్లా నాయకుడు ఆధ్వర్యంలో ఆదివారం ములుగు జిల్లా కేంద్రంలోని పత్తిపల్లి రోడ్డు సమీపంలో ఉన్న భూక్య జంపన్న ఆఫీస్ లో భూక్య జంపన్న ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని శంకర కంటి ఆసుపత్రి సహకారంతో మెగా కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. వైద్య, శిబిరానికి 425 మంది వృద్దులు, మహిళలు హాజరుకాగా వైద్యులు పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి జిల్లా వ్యాప్తంగా విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి అతిధిగా విచ్చేసిన బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు హాజరై మాట్లాడారు. నిరుపేదల బతుకుల్లో మార్పులు తీసుకురావడం కోసం అహర్నిశలు కృషి చేస్తూ, నిరంతరం జనంతోనే ఉంటూ జనం మధ్యలో తిరుగుతూ జనం సమస్యలు తెలుసుకుంటూ జనమే ఊపిరిగా బతుకుతూ వారి సంక్షేమం అభివద్ధి కోసం భూక్య జంపన్న నిరంతరం ప్రజా శ్రేయస్సు కోసం కషి చేస్తున్నారు.కంటి పరీక్షల కోసం వచ్చిన వారికి, వైద్య బృందానికి భూక్య జంపన్న భోజన సదుపాయాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో గుండారపు రాజు, అన్నారపు నాగర్జున, బాదావత్ రాజ్ కుమార్, నాజర్, విక్రమ్ యాదవ్, శ్రీనివాస్, సాగర్, నేరెళ్ళ శ్రీకాంత్, విరబోయిన రాజేందర్, పడిదెల మహేందర్, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

- టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి భోగేశ్వర్



నవతెలంగాణ-కాశిబుగ్గ

ఉపాధ్యాయ ఉద్యోగుల సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని విడనాడి వారికి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని టి పి టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కడారి భోగేశ్వర్ డిమాండ్ చేశారు. ఆదివారం నగరంలోని రంగశాయిపేట ప్రభుత్వ పాఠశాలలో టిపిటిఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశానికి భోగేశ్వర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ ఉద్యోగులకు రావలసిన ఐదు పెండింగ్ డీఏలు వెంటనే చెల్లించాలని, 2023 జులై నుండి అమలు చేయవలసిన పిఆర్సిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. జిల్లాలో మంజూరైనా అయిన స్కావెంజర్ నిధులను వెంటనే సంబంధిత పాఠశాల ఖాతాలలో జమ చేయాలన్నారు. కార్యక్రమంలో టిపిటిఎఫ్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పూజారి మనోజ్, మాజీ కార్యదర్శి అశోక్ పాల్గొన్నారు. అనంతరం నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షునిగా పిండి మల్లికార్జున్ ఉపాధ్యక్షులుగా బిక్షపతి, వెంకటేశ్వర్లు, దుర్గాదేవి ప్రధాన కార్యదర్శిగా దోరం రమేష్ కార్యదర్శులుగా రాజు, కమలాకర్ జిల్లా కౌన్సిలర్లుగా సురేష్ బాబు, ప్రసాద్ లను ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా మనోజ్, పరిశీలకుడిగా వెంకటేశ్వర్లు వ్యవహరించారు.

'గుండ్ల దేవేందర్' శుభకార్యానికి హాజరైన మంత్రి సీతక్క



నవతెలంగాణ-తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం వనదేవతల సన్నిధిలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి గుండ్ల దేవేందర్ శుభకార్యానికి ఆదివారం తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క హాజర య్యారు. వారి కుటుంబం ఆయురా రోగ్యాలతో కలకాలం వర్ధి ల్లాలని ఆకాంక్షించారు. వారికి పలు సమస్యలుపై పలు గ్రామాలలోని ప్రజలు వినతి పత్రాలను అందజేశారు. మంత్రి సీతక్క వినతి పత్రాలను సాదరంగా స్వీకరించి, సమస్యలను వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గుండ్ల దేవేందర్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపెల్లి రాజేందర్‌గౌడ్, ఏటూర్ నాగారం మండల అధ్యక్షులు రఘు, ఏటూర్ నాగారం మాజీ ఎంపిటిసి గుండ్ల శ్రీలత, మహిళా అధ్యక్షురాలు రేగ కళ్యాణి, ములుగు జిల్లాలోని వివిధ మండలాధ్యక్షులు, ముసినిపెల్లి కుమార్ గౌడ్, మేడారం ట్రస్ట్ బోర్డ్ ఉత్సవ కమిటీ మాజీ చైర్మన్ అర్రెం లచ్చు పటేల్, పిఏసిఎస్ మాజీ చైర్మన్ పాక సాంబయ్య, తాడ్వాయి మాజీ సర్పంచ్ ఇరుప సునీల్ దొర, ముజాఫర్ హుస్సేన్, జిల్లా బ్లాక్, మండలాల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కోటే నర్సింలు, చర్ప రవీందర్, చర్ప నేతాజీ, మండల ఉపాధ్యక్షులు ఇప్ప నాగేశ్వరరావు, ములుగు జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

22న గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవి స్వీకరణ



నవతెలంగాణ-ములుగు

ఈ నెల 22న జరిగే గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవి స్వీకరణ మహోత్సవానికి అందరూ హాజరు కావాలనీ, తనకు పదవి రావడానికి సహకరించిన నాయకులకు, కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ అధ్యక్షులు బానోత్ రవిచందర్ తెలిపారు.ఈ నెల 22 న మంగళవారం ములుగు జిల్లా కేంద్రంలోని డిఎల్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఉదయం 10గంటలకు ఘనంగా ప్రమాణస్వీకార కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు.

పిచ్చి మొక్కలు తొలగించిన పాఠశాల పరిరక్షణ కమిటీ



నవతెలంగాణ -ములుగు (వెంకటాపూర్)

లక్ష్మీదేవి పేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రభుత్వ పాఠశాల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం శ్రమదాన కార్యక్రమం చేపట్టారు. పాఠశాల ప్రహరీ గోడ కాంప్లెక్స్‌కు ఉన్న పిచ్చి చెట్లను ఆవరణలో మరుగుదొడ్ల వైపు ఉన్న పిచ్చి చెట్లను గొడ్డన్లతోటి నరికి తొలగించారు. పాఠశాల పరిరక్షణ కమిటీ చైర్మన్ కార్పోతుల యాదగిరి, మాజీ సర్పంచ్ గట్టు కుమార్, స్థానిక వ్యాపారి రేపాల సత్యనారాయణ, సింగల్ విండో డైరెక్టర్ ఎంబటి సదయ్య, మత్స్య సహకార సంఘం డైరెక్టర్ గోందు సారంగపాణి, నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు బద్రి, కలం ఫౌండేషన్ ఆర్గనైజర్ పాఠశాల, సీనియర్ ఉపాధ్యాయులు పెండ్యాల సలేంద్రం తదితరులు పాల్గొన్నారు. సమాచారం ఇవ్వగానే ఉదయం పూట పనులు వదులుకొని పాఠశాలకు వచ్చి శ్రమదానం చేసిన గొప్ప వ్యక్తులకు, మానవత వాదులకు, సామాజికవేత్తలకు పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు పెండ్యాల సలేంద్రం హదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం విద్యార్థుల తల్లిదండ్రుల తరపున ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

కార్యకర్తలకు అండగా ఉంటా

బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ బాబు



నవతెలంగాణ-మంగపేట

పార్టీ గెలుపు ఓటముల్లో వెన్నుదన్నుగా నిలిచిన ప్రతి కార్యకర్త అండగా ఉండి కంటికి రెప్పలా కాపాడుకుంటానని బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్‌బాబు అన్నారు. ఆదివారం మండలంలో పర్యటించిన ఆయన ఇబ్బందుల్లో ఉన్న పార్టీ కార్యకర్తలను పలువురు మృతుల కుటుంబాలను కలుసుకుని ఓదార్చారు. కత్తిగూడెం గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్త గోళ్ళపూడి శ్రీకాంత్ బాబు తండ్రి గోళ్లమూడి ప్రసాద్ శర్మ ఇటీవలే మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి చిత్ర పటానికి పూలు వేసి నివాళుర్పించారు. బ్రాహ్మణపల్లి నరసింహసాగర్ కొత్త మల్లూరు తిమ్మంపేట గ్రామాల్లో తమ పార్టీకి చెందిన మతుల కుటుంబ సభ్యులను కలసి పరామర్శించారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు కుడుముల లక్ష్మి నారాయణ, పిఏసిఎస్ చైర్మన్ తోట రమేష్, మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, జిల్లా సీనియర్ నాయకులు, కాకులమర్రి ప్రదీప్ రావు,తాటి కష్ణ, తుమ్మ మల్లారెడ్డి, వాలీబాబా, కూర్బన్ ఆలీ, చిలకమర్రి రాజేందర్, మండల నాయకులు తిరుపతి, గుడిసేవ నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.



30న కొమరం భీం 84వ వర్ధంతి

నవతెలంగాణ-తాడ్వాయి

ఆదివాసి హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసి అమరుడైన గిరిజనుల ఆరాధ్యదైవం కొమరం భీమ్ 84వ వర్ధంతి ఈనెల అక్టోబర్ 30న జరిగే కొమరం భీం వర్ధంతిని అందరూ హాజరై విజయవంతం చేయాలని తుడుందెబ్బ తెలంగాణ రాష్ట్ర కో- కన్వీనర్ పొడెం బాబు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలో తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు మోకాల వెంకటేష్ ఆధ్వర్యంలో, తుడుందెబ్బ అత్యవసర సమావేశం నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా తుడుం దెబ్బ తెలంగాణ రాష్ట్ర కో-కన్వీనర్ పొడెం బాబు హాజరై మాట్లాడారు. జల్ జంగిల్ జమీన్ కోసం, ఆదివాసి హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన స్వయంపాలన అస్తిత్వ ఉద్యమాల వేగుచుక్క కొమరం భీమ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు కోరగట్ల లక్ష్మణరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కుంజ నారాయణ. ఉపాధ్యక్షులు పాయం కోటేశ్వరరావు, మండల సలహాదారు తాటి సురేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ అధ్యక్షులు మోకాళ్ళ వెంకటేష్ తుడుందెబ్బ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
హనుమకొండ
సోమవారం | అక్టోబర్ 21, 2024 | www.navatelangana.com

జీవో నెంబర్ 29ని రద్దు చేయాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు స్టాలిన్

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

జీవో నెంబర్ 29 రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం హనుమకొండలో ఎస్.ఎఫ్.ఐ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్ర గ్రంథాలయం వద్ద గ్రూప్స్ అభ్యర్థులతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం జిల్లా అధ్యక్షులు స్టాలిన్ మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వచ్చినప్పుడు నుండి ఇంతవరకు గ్రూప్ వన్ ఎగ్జామ్ నిర్వహించకపోవడం సిగ్గుచేటని ప్రభుత్వాన్ని విమర్శించారు. 2022లో ఇచ్చిన నోటిఫికేషన్ రెండు సార్లు క్యాన్సల్ అవ్వడం నిరుద్యోగుల పట్ల ప్రభుత్వం యొక్క నిబద్ధత ఏంటో అద్దం పడుతుందని విమర్శించారు ఓవైపు ఏళ్ల తరబడి లైబ్రరీలో రేయింబవళ్లు కష్టపడుతూ ప్రభుత్వ ఉద్యోగమే లక్ష్యంగా పెట్టుకొని చదువుతున్న యువత నిరుద్యోగులు కోట్ల ఆశలతో కోరి కోరి తెచ్చుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం వాళ్లందరినోల్లలో జీవో నెంబర్ 29 తో మట్టి కొట్టిందని అన్నారు.జీవో 29 రద్దు చేయాలని హైదరాబాద్ అశోక్ నగర్ లో నిరుద్యోగుల ప్రదర్శన ర్యాలీపై విచక్షణ రహితంగా పోలీసుల లాఠీచార్జ్ చేయడం అప్రజాస్వామికమని అన్నారు. ఈ కార్యక్రమంలో శివ, రవి అరుణ్, చంటి క్రాంతి, అలాగే నిరుద్యోగ యువకులు పాల్గొన్నారు.

చుంచు వెంకటయ్యకు నాయకుల నివాళి

నవతెలంగాణ-హసన్‌పర్తి

దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షులు,ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు చుంచు రాజేందర్ తండ్రి వెంకటయ్య మృతి చెందారు. హసన్‌పర్తి మండలం దేవన్నపేట గ్రామంలో వెంకటయ్య పార్థివదేహానికి పలువురు నాయకులు పూలమాల వేసి, నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సానుభూతి తెలియజేసిన వారిలో వరంగల్ జిల్లా సీపీఐ కార్యదర్శి మేకల రవి, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్, డిహెచ్ పిఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి సంగీ ఏలేందర్,కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్ పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు 'చల్లా' పరామర్శ

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని వరికోల్, చర్లపల్లి గ్రామాలలో ఇటీవలే వివిధ కారణాలతో మృతి చెందిన మృతుల కుటుంబాలను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు.



వరికోలు గ్రామంలో పిట్ట రాజయ్య, బోల్ల నరసమ్మ, అల్లె బాలరాజ్, రాసమల్ల లక్ష్మి, పరిష కొమురయ్య, చర్లపల్లి గ్రామంలో గట్టు రాజయ్య, దావు రాజమ్మ, శీలం సమ్మక్క, పతంగి రాములు, ఏదులాపురం శేఖరయ్య మతుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో మండల బీఆర్ఎస్ నాయకులు గణపతిరెడ్డి, కుమారస్వామి, రవీందర్రావు, జైపాల్ రెడ్డి, నాగిరెడ్డి, రాజిరెడ్డి, అశోక్, టిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.

విద్యుత్ స్తంభాల ఏర్పాటు

8 గంటలు విద్యుత్‌కు అంతరాయం

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట గ్రామం నుండి మాందారిపేటకు వెళ్లే రోడ్డులో శ్రీ శివ మార్కండేయ ఆలయ సమీపం నుండి బీసీ కాలనీ వరకు నిడివి తక్కువగా ఉన్న 9 విద్యుత్ స్తంభాలను ఆదివారం విద్యుత్ అధికారులు తొలగించారు. వాటి స్థానంలో 9.1 మీటర్ ఎత్తు ఉన్న విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశారు. రోడ్డు విస్తరణ కార్యక్రమం జరగడంతో రోడ్డు ఎత్తు పెరగడం, విద్యుత్ స్తంభాలు చిన్నవిగా ఉండడంతో, ప్రమాదాలు నివారించడానికి పాత విద్యుత్ స్తంభాలు తొలగించి ఎత్తు ఎక్కువగా ఉన్న విద్యుత్ స్తంభాలు అమర్చినట్లు ఎన్పీడీసీఎల్ ఏఈ చందులాల్ తెలిపారు. విద్యుత్ స్తంభాల తొలగింపు ప్రక్రియలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. విద్యుత్ స్తంభాల బిగింపు పనులను జూనియర్ లైన్మెన్ విష్ణు, కాంట్రాక్టు సిబ్బంది పనులు పూర్తి చేయడంతో విద్యుత్ పునరుద్ధరించారు.

ట్రాక్టర్‌తో బైక్‌ను ఢీ కొట్టిన వ్యక్తిపై కేసు నమోదు

నవతెలంగాణ-ఆత్మకూరు

అజాగ్రత్తగా ట్రాక్టర్ నడిపి ద్విచక్ర వాహనాన్ని ఢీ కొనగా ఆ వాహనదారులకు తీవ్ర గాయాలకు కారకమైన ట్రాక్టర్ డ్రైవర్‌పై ఆదివారం కేసు నమోదు చేసినట్టు ఎస్సై పరమేశ్వర్ తెలిపారు. ఎండి షోయల్ (20) ఎండి షన్నులు శాయంపేట మండలం పత్తిపాక గ్రామానికి చెందిన వీరు ఆత్మకూరు మండలంలోని పెద్దాపూర్ గ్రామానికి ఈ నెల 17న పత్తిపాక నుండి తిరుమలగిరి మీదుగా పెద్దాపూర్ బైక్ పై వెళ్లే క్రమంలో తిరుమలగిరి గ్రామంలో సాయంత్రం అరికెల్ల రాజు అనే వ్యక్తి జాగ్రత్తగా అతివేగంగా ట్రాక్టర్ నడుపుతూ సోయల్ బైక్‌ను వెనుక నుండి ఢీ కొట్టాడు. దీంతో బైక్‌పై ఉన్న వారికి గాయాలయ్యాయి. స్థానికులు 108వాహనాన్ని రప్పించి సోయెల్ ,షన్న ను ఎంజిఎంకు తరలించారు.దీంతో అజాగ్రత్తగా ట్రాక్టర్ నడిపినందుకు డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్టు ఎస్సై తెలిపారు.

తిరుమల ఫర్నీచర్ షాప్ ప్రారంభోత్సవం


నవతెలంగాణ-నయీంనగర్



గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 56వ డివిజన్‌లోని జవహర్‌నగర్ క్రాస్ వద్ద ఆదివారం నాడు నూతన తిరుమల ఫర్నిచర్ షాప్‌ని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందం రెడ్డిలు రిబ్బన్ కట్ చేసిన ప్రారంభోత్సవం చేశారు. అనంతరం ఫర్నిచర్ షాప్ యజమాని సుభాష్‌సైనీ ఎమ్మెల్యేలను శాలువా బొకేలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సిరంగి సునీల్ కుమార్, డివిజన్ అధ్యక్షుడు కొంక హరిబాబు, డివిజన్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

నవతెలంగాణ-ఆత్మకూరు



మండలంలోని హౌజుబుజుర్గ్ గ్రామానికి చెందిన దామెర మల్లయ్య ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందారు. ఆర్టిఐ సమాచార హక్కు చట్టం పరకాల డివిజన్ కన్వీనర్ నేరేళ్ళ అనిల్ ఆదివారం మల్లయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ఆ కుటుంబానికి 25 కేజీల బియ్యం అందజేశారు. కార్యక్రమంలో యూత్ నాయకులు సయ్యద్ షరీఫ్,దామెర రాజు పాల్గొన్నారు.

మాలలు ఐక్యంగా ఉండాలి

నవతెలంగాణ-హసన్‌పర్తి

మాలలు, మాల ఉప కులాల వారు అందరు ఐక్యంగా ఉండాలని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పిలుపు నిచ్చారు. ఆదివారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం చింతగట్టు క్యాంప్ వద్ద గల కేఎల్ఎన్ కన్వెన్షన్ హాల్ నందు మాల, మాల ఉపకులాల, ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. కార్యక్రమానికి ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉమ్మడి వరంగల్ జిల్లా సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఆత్మీయ సమ్మేళనంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, మాల, మాల ఉప కులాల జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అభ్యర్థులు ప్రతిపక్షాల మాటలు నమ్మవద్దు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

గ్రూప్-1 అభ్యర్థులు ప్రతిపక్షాల మాటలు నమ్మవద్దని, పోటీ పరీక్షలను నిత్యం వాయిదా వేయడం వల్ల అభ్యర్థులు ఇతర ఉద్యోగాలు చేసుకోలేని పరిస్థితి ఉంటుందని విద్యార్థులు ఈ విషయాన్ని గమనించాలని జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వీరమల్ల రంజిత్‌రెడ్డి తెలిపారు. గడచిన పదేళ్లలో ఉద్యోగాల భర్తీని బీఆర్ఎస్ పట్టించుకోవడంలేదని ఆరోపించారు గ్రూప్-1అభ్యర్థులు 95శాతం మంది హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకున్నారని , మరో 5శాతం మంది విద్యార్థులు కూడా హాల్ టికెట్లు డౌన్లోడ్చేసుకుని పరీక్షలకు సిద్ధం కావాలని కోరారు.

ఫీజురీయింబర్స్ మెంట్ బకాయిలు విడుదల చేయాలి

డీవైఎఫ్ఐ హన్మకొండ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్

నవతెలంగాణ-సుబేదారి



హన్మకొండ, ఫీజురీయింబర్స్ మెంట్, స్కాలర్ షిప్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) హన్మకొండ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్ ప్రభుత్వన్నీ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో గత ఆరేండ్ల నుంచి రూ.8వేల కోట్లకు పైగా పెండింగ్ ఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్ షిప్ బకాయిలు ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం వాటిని విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా పేద విద్యార్థులు అప్పులు చేసి ధ్రువపత్రాలు తీసుకుంటున్నారని వివరించారు. యాజమాన్యాలు కూడా అప్పులు చేసి కాలేజీలు నడిపిస్తున్నారని అన్నారు. జీతాలు ఇవ్వలేక కాలేజీల బంద్‌కు పూనుకున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే యాజమాన్యాలతో చర్చించి పేద విద్యార్థులకు నష్టం లేకుండా నిధులు విడుదల చేయాలని ప్రభుత్వన్నీ కోరారు.

రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత

ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

నవతెలంగాణ-సుబేదారి



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జాతీయస్థాయిలో, అంతర్జాతీయ స్థాయిలో మన క్రీడాకారులు పాల్గొనే విధంగా తెలంగాణ రాష్ట్రంలో క్రీడా విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేస్తుందని క్రీడలను ప్రోత్సహించుటకు ప్రభుత్వం తగిన చర్యలు చేపడుతుందని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో నిర్వహిస్తున్న 2024 -25 విద్యా సంవత్సరం అంతర్ కళాశాలల పురుషుల క్రీడా పోటీల లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతి, సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలో మంచి క్రీడాకారులను తయారు చేయుటకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని, ఇందుకు కావాల్సిన ప్రణాళికలు తయారు చేసి తమకు పంపిస్తే కాకతీయ విశ్వవిద్యాయం ఉపకులపతితో మాట్లాడి క్రీడల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇచ్చేలా తగు చర్యలు చేపడతానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి మాట్లాడుతూ కళాశాలలో విద్యతో పాటు క్రీడలను కూడా ప్రోత్సహించుటకు అంతర్ కళాశాలల క్రీడలను నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కేయూ స్పోర్ట్స్ బోర్డు సంచాలకులు ప్రొఫెసర్ వెంకయ్య, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పుల్లా రమేష్, ఇవి శ్రీనివాస్, ఆర్ట్స్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ భాస్కర్, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ డాక్టర్ ఆర్. ఆదిరెడ్డి, డాక్టర్ గిరి ప్రసాద్, హెల్త్ సెంటర్ నిర్వాహకులు సలీం, ప్రవీణ్, రాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం బాల్ బ్యాడ్మింటన్,లో మొదటి బహుమతి వాగ్దేవి కళాశాలకు, రెండవ బహుమతి సీకేఎం కళాశాలకు, కోకో విన్నర్స్ కేయూ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల, రన్నర్స్ కేడీసీ, సాఫ్ట్‌బాల్ విన్నర్స్ ఆర్ట్స్ కళాశాల, రన్నర్స్, వాగ్దేవి ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల ట్రోఫీలను అందజేశారు.

పిల్లలకు వచ్చే వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలి

ఇండియన్ అసోసియేషన్ అఫ్ పిడియాట్రిక్స్ వార్షిక సమావేశానికి హాజరైన ఎంపీ కడియం కావ్య

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



మడికొండ సత్య సాయి కన్వెన్షన్ లో ఆదివారం వరంగల్ అకాడమీ అఫ్ పిడియాట్రిక్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇండియన్ అసోసియేషన్ అఫ్ పిడియాట్రిక్స్ తెలంగాణ 10వ వార్షిక సమావేశానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ రాష్ట్రంలోని చిన్న పిల్లల వైద్య నిపుణులు అందరూ ఒకే చోట కలిసే ఈ సమావేశానికి రావడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. శిశువుల్లో అతి ప్రమాదకరమైన వ్యాధుల పట్ల ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని, పిల్లలలో పోషకార లోపాన్ని తగ్గించేలా సరైన న్యూట్రిషన్ అందించాలని తెలిపారు. మహిళలకు పని ప్రదేశాలలో భద్రత కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ముఖ్యంగా మహిళా డాక్టర్స్‌పై జరుగుతున్న లైంగిక దాడులకు అడ్డుకట్ట వేయాలని అన్నారు. దీనిపై హెల్త్ కమిటీ మెంబర్‌గా పార్లమెంట్‌లో మహిళా డాక్టర్స్‌కు రక్షణ కలిపించేలా ప్రత్యేక చట్టాలు రూపొందించేందుకు చర్చిస్తానని వెల్లడించారు. అనంతరం ఎంపీ డాక్టర్ కడియం కావ్యను శాలువాతో సత్కరించి మెమోంటో బహుకరించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ అకాడమీ అఫ్ పిడియాట్రిక్స్ సభ్యులు, వివిధ జిల్లాల నుండి వచ్చిన ప్రముఖ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా



శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రాణ త్యాగాలు చేసిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించు కుదామని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం నుండి అక్టోబర్ 31 తేదీన పోలీస్ అమరవీరుల స్మరించు కుంటూ పోలీస్ ఫ్లాగ్ డేను నిర్వహిస్తున్నట్లుగా వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రకటించారు. ఈ పోలీస్ ఫ్లాగ్ డేను పురస్కరించుకొని తొలిరోజైన రేపు పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం నిర్వహించ బడుతుందని. ఈ సందర్భంగా పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలోని పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద వివిధ సంఘటనల్లో నక్సలైట్ల చేతుల్లో అమరులైన పోలీస్ అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించడంతో పాటు శోక్ శ్రస్త్ పరేడ్ నిర్వహించబడుతందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనరేట్ పరిధిలోని ప్రభుత్వ అధికారులు, పోలీస్ అమర వీరుల కుటుంబ సభ్యులు హజరయి అమరవీరులకు నివాళులు అర్పించడం జరుగుతుందని. అనంతరం పోలీస్ కమిషనరేట్ కమిషరేట్ కార్యాలయము నుండి అశోక్ జంక్షన్ వరకు పోలీస్ కవాతు. నిర్వహించబడుతుంది. ఈ కవాతు వివిధ విభాగాలకు చెందిన పోలీస్ అధికారులు, సిబ్బంది అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొంటారు.

ఎస్ఐని కలిసిన గ్రామ అభివృద్ధి కమిటీ

నవతెలంగాణ-శాయంపేట



మండలంలోని గట్లకానిపర్తి గ్రామ అభివృద్ధి కమిటీ పాలకవర్గ సభ్యులు ఆదివారం ఎస్ఐ సిహెచ్ ప్రమోద్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ నెల 11న గ్రామ పెద్దల సమక్షంలో రాజకీయాలకతీతంగా గట్లకానిపర్తి గ్రామ అభివృద్ధి కమిటీని ఎన్నుకున్న విషయం విదితమే. గ్రామ అభివృద్ధి కమిటీ చేయబోయే అభివృద్ధి కార్యక్రమాల కోసం సహకారాన్ని ఆశిస్తూ మర్యాద పూర్వకంగా ఎస్ఐ ప్రమోద్ కుమార్‌ను కలిసినట్టుకమిటీ కన్వీనర్, కో కన్వీనర్లు బొమ్మకంటి ముత్యాలు, నాగరాజు, పెద్దిరెడ్డి సుభాష్ రెడ్డి, సముద్రాల లింగమూర్తి, నరేడ్ల రాంబాబులు తెలిపారు. కమిటీ ద్వారా చేయబోయే అభివద్ధి కార్యక్రమాలను ఎస్ఐ కి వివరించినట్లు తెలిపారు. దీనికి ఎస్ఐ సానుకూలంగా స్పందిస్తూ గ్రామం కొరకు మంచి కార్యక్రమాలు చేస్తూ, యువతకు మార్గదర్శకంగా నిలుస్తూ, గ్రామ అభివృద్ధికి కొరకు చేసే స్వచ్ఛంద కార్యక్రమాలలో తమ సహకారం ఎల్లవేళలా ఉంటుందని కమిటీ సభ్యులను ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొమ్మకంటి సాంబయ్య, యూత్ నాయకులు రాజేందర్, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

27న మోషన్ టాలెంట్ సెర్చ్ పరీక్ష

నవతెలంగాణ-నయీంనగర్



ఈ విద్యా సంవత్సరం 10వ తరగతి చదువుతున్న విద్యార్థుల కోసం మోషన్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామ్ అక్టోబర్ 27న నిర్వహిస్తున్నట్లు హనుమకొండ మోషన్ ఐఐటీ, నీట్ ఇన్స్టిట్యూట్ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ తెలిపారు. హన్మకొండ నయీమ్ నగర్ మోషన్ ఐఐటీ నీట్ ఇన్స్టిట్యూట్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో వేణుగోపాల్ మాట్లాడుతూ ఈ ఎగ్జామ్ మోషన్ ఐఐటీ నీట్ ఇన్స్టిట్యూట్ హెడ్ సెంటర్ కోటా రాజస్థాన్ వారు నిర్వహిస్తున్నారని ,ఈ ఎగ్జామ్స్ లో దేశ వ్యాప్తంగా ప్రతిభ కనపరచిన వారికోసం రూ. 150 కోట్లు స్కాలర్షిప్, రూ. 2 కోట్ల ప్రైజ్ మనీ, 500 మంది విద్యార్థులకు ఉచిత విద్యను అందివ్వనున్నట్లు తెలిపారు. మోషన్ వరంగల్ సెంటర్ నుండి ఐదుగురు విద్యార్థులకు పూర్తి ఉచిత విద్య, ఐదుగురు విద్యార్థులకు 50శాతం ఫీజులో రాయితీతో మొత్తం రూ.18లక్షలు స్కాలర్షిప్‌తో పాటు మొదటి ర్యాంక్ సాధించిన విద్యార్థికి ల్యాప్ టాప్, రెండవ ర్యాంక్ సాధించిన విద్యార్థికి ట్యాబ్లెట్ దాదాపు రూ. ఒక లక్ష రూపాయల విలువగల ప్రైజ్ మనీ ఇవ్వనున్నట్లు వేణుగోపాల్‌గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మోషన్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ పెరుమాండ్ల అనిల్ గౌడ్, మోషన్ బ్రాంచ్ హెడ్ ముత్యాల సురేష్, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ బి. మురళి, మార్కెటింగ్ మేనేజర్ శనిగరపు సుమన్, మార్కెటింగ్ టీం సభ్యులు తాళ్లపల్లి రమేష్ గౌడ్, పాక నాగరాజు, రచ్చ కుమార్, రవీందర్‌రావు పాల్గొన్నారు

కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటా : చల్లా

నవతెలంగాణ-దామెర



కార్యకర్తల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. దామెర మండలం దుర్గంపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు చిల్ల తిరుపతి గత జూన్ నెలలో ఆకాల మరణం చెదగా వారి కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ద్వారా మంజూరు చేయించిన రూ.2లక్షల ప్రమాద బీమా చెక్కును ఆదివారం హనుమకొండలోని తన నివాసంలో తిరుపతి తండ్రి చిల్ల రాజేందర్‌కు అందించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తున్న కార్యకర్తలు ఆకాల మరణం చెందితే ఆ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక భరోసా అందించడానికి కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గండు రామకష్ణ, నేరెళ్ల కమలాకర్, జాకీర్ అలీ, దాడి మల్లయ్య, గండు కొమురెల్లి, గండు సదానందం, గండు శైలాని, రఘుపతిరెడ్డి పాల్గొన్నారు.



ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

కూడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

రైతన్నకు అండగా నిలిచేందుకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని కాజీపేటలో రైతు ధర్నా కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కూడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మర్రి యాదవరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో కన్నీళ్లు మిగిలాయని రైతన్నకు అండగా ఉండవలసింది పోయి కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధును నిలిపివేసి రైతుబంధును ఎగ్గొట్టిందని అన్నారు. రుణమాఫీ పేరుతో డ్రామాలాడుతూ 30శాతం మంది రైతులకు కూడా రుణమాఫీ చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తుందని విమర్శించారు. కెసిఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రంలో రైతులు సుభిక్షంగా ఉండి పొలాలన్నీ పచ్చని పైర్లుగా ఉండేవని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కార్పొరేటర్ సంకు నర్సింగరావు, నాయకులు నార్లగిరి రమేష్, నయీముద్దీన్,సుంచు కష్ణ, దువ్వ కనకరాజు, గబ్బేట శ్రీనివాస్, ఎండీ అఫ్జల్, శిరుమల్ల దశరథం, బరిగెల వినయ్, పాలడుగుల రామస్వామి, బస్వా యాదగిరి, కోండ్ర శంకర్, శంగారపు బిక్షపతి ,గబ్బేట కరుణ్, కోటిలింగం సంకు చిన్నుమాచర్ల ప్రభాకర్ ,పిట్టల కళ్యాణ్, నయీమ్, పాలడుగుల మనోహర్ తోపాటు తదితరులు పాల్గొన్నారు

హసన్‌పర్తి : తెలంగాణ ప్రభుత్వం రైతులకు వెంటనే రైతు భరోసా అమలు చేయాలని హసన్ పర్తి మండల బిఆర్ఎస్ అధ్యక్షులు బండి రజినీ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ఆదివారం హసన్ పర్తి మండల కేంద్రంలోని బస్ స్టాండ్ వద్ద హన్మకొండ -కరీంనగర్ రహదారిపై ధర్నా,రాస్తారోకో నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి రజిని కుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ హసన్ పర్తి మండల అధ్యక్షులు బండి రజినీ కుమార్,66వ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్, బీఆర్ఎస్ నాయకులు చాతల్ల వేణుగోపాల్, నద్దునూరి నాగరాజు, చంద్రమోహన్, దికొండ బిక్షపతి, చేరాలు,శరత్, బోడ యుగంధర్, రాకేష్, ప్రశాంత్‌రెడ్డి, కిషన్, సాంబయ్య, రవి, ఎల్లస్వామి, రఘు పాల్గొన్నారు.

శాయంపేట : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలలో రైతులకు వర్షాకాలంలో ఇవ్వాల్సిన రైతు భరోసా ఇప్పటి వరకు ఇవ్వలేదని, వెంటనే రైతులకు రైతు భరోసా ఇవ్వాలని మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా ఎగవేతపై బిఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు ఆదివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో మాజీ ఎంపీపీ తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీ మేరకు అన్ని రకాల పంటలకు బోనస్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల హామీలను ప్రభుత్వం విస్మరిస్తే రైతులే ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు అరికిళ్ల ప్రసాద్, గజ్జెల లావణ్య రాజు, గుండెకారి రజిత శ్రీనివాస్, శానం మంజుల పరమేష్, మాజీ ఎంపిటిసి గడిపే విజయ విజయ్ కుమార్, బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ తదితరులు పాల్గొన్నారు.

ఎల్కతుర్తి : రైతులపై చిత్తశుద్ధి లేని పార్టీ కాంగ్రెస్ పార్టీ అని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిట్టల మహేందర్ అన్నారు. మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద రైతులతో కలిసి ఆందోళన చేశారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి, రైల్వే బోర్డు సభ్యులు యేల్తూరి స్వామి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తంగెడ మహేందర్, మాజీ వైస్ ఎంపీపీ తంగెడ నగేష్, మాజీ ఎంపీటీసీల ఫోరమ్ అధ్యక్షులు కడారి రాజు, గొల్లె మహేందర్ బిఆర్ఎస్వి నియోజకవర్గ ఉపాధ్యక్షులు గోడిశాల వినయ్ గౌడ్, యూత్ అధ్యక్షులు మహిపాల్‌రెడ్డి, జాగతి అధ్యక్షులు విక్రమ్ గౌడ్ పాల్గొన్నారు.

26న ఎమ్మార్పీఎస్ బహిరంగ సభ

నవతెలంగాణ-హసన్‌పర్తి

ఈ నెల 26న వరంగల్‌లో జరుగబోయే ఎమ్మార్పీఎస్ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎంఎస్పి జాతీయ నాయ కులు ఆరెపల్లి పవన్ మాదిగ పిలుపు నిచ్చారు. ఆదివారం హసన్‌పర్తి మండల కేంద్రంలోని సంస్కృతి విహార్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా ఆరేపల్లి పవన్ మాదిగ మాట్లాడుతూ ఎంఎస్పి ఆధ్వర్యంలో జరగబోయే సభకు మాదిగలు,మాదిగ ఉపకులాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై సభను విజయం వంతం చేయాలని కోరారు. వర్గీకరణకు అమలు చేయడానికి ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగ నియామకాల్లో మాదిగ,మాదిగ ఉపకులాలకు జరగకుండా ఏబిసిడి వర్గీకరణ అమలు చేసే వరకు ఉద్యోగ నియా మకం చేపట్టవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా నాయకులు రాజారపు బిక్షపతి మాదిగ, అంబాల రమేష్, రామంచ చిన్ని, రామంచ కిషన్, రామంచ విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

TELANGANA STATE CONSUMER DISPUTES REDRESSAL COMMISSION AT: HYDERABAD
FAIA No.1637 of 2024
In
FA No.134 of 2024

Between:
1.Kum.Bonagiri Bhagya Rekha, D/o.B.Shakunthala
2.Smt.Bonagiri Shakunthala W/o Late B.Chinnaiah Medipally, Medchal District
.....Appellants

And

1.Mysalah Goud, S/o.P.Veeraiah
2. Smt. Mundrathi Indrasri, W/o.L.Venu
....Respondents

To:
Smt. Mundrathi Indrasri W/o L.Venu, Aged about 55 yrs, Occ: House wife, R/o H.No. 2-10-790/14, Waddepally X Road, Hanmakonda, Warangal 506 370.

Please take notice that the above named Appellants have filed an appeal against you/ Respondent No.2 before the Hon'ble Telangana State Consumer Disputes Redressal Commission,Hyderabad to set aside the orders dated 17.01. 2024 passed in CC No.267/2020 on the file of District Commission Ranga Reddy and the Hon'ble Commission was pleased to direct the appellants to serve notice on you/ Respondent No.2 by way of paper publication. Hence, you are hereby directed to appear before the Hon'ble State Consumer Disputes Redressal Commission, Hyderabad **on 11.11.2024 at 10.30 a.m.**, either personally or through your authorized person, failing which the matter will be adjudicated as per law.

// BY ORDER OF THE HON'BLE STATE COMMISSION//

Kum.Bonagiri Bhagya Rekha
Smt.Bonagiri Shakunthala,
Both R/o Flat No.402, 4th floor, Indra Nivas, H.No.12-356, Road No.9, P & T colony, Medipally Post, Medchal, Malkajigiri District-500 098.

రైతులకు భరోసా కల్పించాలి

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా



నవతెలంగాణ-గణపురం

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు ఎకరానికి రూ.15 వేలు రైతు భరోసా ఇస్తామని హామీ ఇచ్చి విస్మరించినందుకు నిరసనగా బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు మోతే కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం పరకాల ములుగు ప్రధాన రహదారిపై ధర్నా చేశారు. భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, బీఆర్ఎస్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి రెడ్డి ఆదేశాల మేరకు కార్యకర్తలు నాయకులు హాజరై ధర్నాలో పాల్గొన్నారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పొలసాని లక్ష్మీ నరసింహారావు మాజీ సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాక్షస పాలన కొనసాగిస్తుందన్నారు. రైతులకు ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక ఏ ఒక్కటి అమలు చేయట్లేదని అన్నారు రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బొంద పెట్టడం ఖాయమన్నారు. మాజీ సర్పంచులు నడిపెల్లి మధుసూదన్‌రావు, భద్రయ్య, చెరుకు కుమారస్వామి, మాజీ ఎంపీటీసీ మంద అశోక్‌రెడ్డి, బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు రజిత, నాయకులు కుమారస్వామి, వెంకటేష్. శ్రీను, డాక్టర్ జన్నయ్య. శేఖర్, భద్రయ్య శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి వ్యాఖ్యలకు నిరసనగా బీఆర్ఎస్ ధర్నా

నవతెలంగాణ-చిట్యాల



ఖరీఫ్ సీజన్‌కు రైతు భరోసా పోయినట్లే అని వ్యవసాయ శాఖ మంత్రి చేసిన వ్యాఖ్యలను నిరసనగా బీఆర్ఎస్ మండల అధ్యక్షులు అల్లం రవీందర్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఆదివారం మహాధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు అల్లం రవీందర్ మా ట్లా డుతూ ఈ ఖరీఫ్ సీజన్‌కు రైతు భరోసా పోయినట్లే అని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అని పేర్కొనడం సరికాదన్నారు. చేతగానీ తనంతో రైతన్నలను మోసం చేస్తామంటే ఊరుకునేదిలేదని హెచ్చరిం చారు. వెంటనే రైతుల ఖాతాలో రైతు భరోసా వేయాల్సిందేనని డిమాండ్ చేశారు. ఎకరానికి 15000 రైతు భరోసా ఇచ్చేవరకు బీఆర్ఎస్ పార్టీ రైతుల తరపున పోరాటం చేస్తుందన్నారు. మాజీ జెడ్పీటీసీ గొర్రె సాగర్ , పీఏసీఎస్ చైర్మెన్ కుంభం క్రాంతికుమార్ రెడ్డి, యూత్ అధ్యక్షులు తౌటం నవీన్, ఉపాధ్యక్షులు కత్రీవుల కుమార్, ప్రధాన కార్యదర్శి ఎరుకొండ రాజేందర్ గౌడ్ నాయకులు మడికొండ రవీందర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసా ఎగవేతపై బీఆర్ఎస్ మహాధర్నా

నవతెలంగాణ - టేకుమట్ల



రైతు భరోసా ఎగవేతను నిరసిస్తూ టేకుమట్ల మండల కేంద్రంలో బీఆ రఎస్ మండల అధ్యక్షులు సట్ల రవి ఆధ్వర్యంలో మహా ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రవిగౌడ్ మాట్లాడుతూ అధికారంలోకి రాక ముందు రైతుబంధు రూ.10వేలు తాను అధికారంలోకి వస్తే రూ.15వేలు ఇస్తానని చెప్పిన రేవంత్ రెడ్డి అమలులో విఫలమైనట్టు ఆరోపించారు. రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాలో వేయకుంటే పోరాడుతామని అన్నారు. మండల ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి, మండల ఉపాధ్య క్షులు బొడ్డు సదానందం, మాజీ ఎంపీటీసీలు, ఆది సునీత రఘు, పోతన వేణి ఐలయ్య, పింగిలి వెంకటేశ్వర్లురెడ్డి, మాజీ సర్పంచులు ఉద్దమారి మహే ష్, పొన్నం చంద్రయ్యగౌడ్, ఉమేందర్రావు, రవీందర్, బీఆర్ఎస్ మండల ప్రధాన నాయకులు లింగారెడ్డి, నర్సింగరావు, మండల రైతులు పాల్గొన్నారు.

ఎంఈఓ కార్యాలయంలో నేత్ర పరీక్షలు



నవతెలంగాణ-మహదేవపూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండల కేంద్రంలోని మండల విద్యాధికారి కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా కంటి పరీక్షలు ఆదివారం నిర్వహించారు. సుమారు 150 మంది హాజరై కంటి పరీక్షలు చేయించుకోగా అందులోని 60 మందికి కంటి ఆపరేషన్లు అవసరం ఉందని కంటి వైద్య నిపుణులు డాక్టర్ పూదరి దత్తాగౌడ్ నిర్ధారించారు. అలాగే మహదేవపూర్ మండల కేంద్రానికి చెందిన జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి మాట్లాడుతూ కంటి ఆపరేషన్లు అవసరం ఉన్న వారిని త్వరలో కరీంనగర్ కంటి ఆసుపత్రికి తీసుకువెళ్లి కంటి ఆపరేషన్ చేయిస్తామని తెలిపారు. కంటి సమస్యలతో బాధపడే వారు ఉంటే 9391075767లో సంప్రదించొచ్చన్నారు. జయశంకర్ ఫౌండేషన్ మొగుళ్ళపల్లి మండల ప్రెసిడెంట్ నేర్పాటి అశోక్, వైస్ ప్రెసిడెంట్ మంగళపల్లి శ్రీనివాస్, రేగొండ మండల ఇన్‌చార్జి ఆకుల ప్రతాప్, యూత్ ఇన్‌చార్జి రాజు, శ్రీనివాస్, సదానందం,శంషీర్,కేశెట్టి రమేష్ పాల్గొన్నారు.

పోలీసులకు సమాచారం ఇవ్వాలి

భూపాలపల్లి ఎస్పీ సుధాకర్



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

మావోయిస్టుల కాలం చెల్లి పోయిందని గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తులు సంచరిస్తే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని భూపాలపల్లి ఎస్పై సుధాకర్ తెలిపారు. ఆదివారం భూపాలపల్లి మండలం దూదేకులపల్లి గ్రామ శివారులోని గుత్తి కోయగూడెంలో భూపాలపల్లి ఎస్పై దాసరి సుధాకర్, సివిల్ అండ్ స్పెషల్ పార్టీ బృందాలు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పై మాట్లాడుతూ... ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే, వారి సమాచారం పోలీసులకు తెలియజేయాలని కోరారు. మావోయిస్టులకు, మావోయిస్టు భావజాలానికి కాలం చెల్లిందని వారికి సహకరించరాదని, ఎవరైనా సహకరించినట్లు తెలిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని ఎస్పై హెచ్చరించారు.

ఇండియా ఫోటోగ్రఫీ సమ్మిట్ 2024లో..

పంతకాని రాజు ఛాయాచిత్రం

నవతెలంగాణ-మహదేవపూర్



హైద్రాబాద్‌లో ఈనెల 15న జరిగిన ఇండియా ఫోటోగ్రఫీ సమ్మిట్- ఐపీఎస్ 2024 జాతీయ ఛాయాచిత్ర పోటీల్లో మహదేవపూర్ ఫోటో గ్రాఫర్ పంతకాని రాజు తీసిన ఫోటో ఉత్తమ ఛాయాచిత్రంగా ఎం పికైంది. పండుగలు వాటి ప్రాముఖ్యత అనే అంశంపై మహారాష్ట్ర కొల్హా పూర్ 'పఠాన్ కొడలి'లో జరిగిన పసుపు పండుగ మీద తీసిన ఛాఅవ చిత్రం జాతీయ ఉత్తమ ఛాయాచిత్రంగా రాణించడం గర్వంగా ఉందని ఫోటోగ్రాఫర్ పంతకాని రాజు అన్నారు. ఐపీఎస్ ఇండియా ఫోటోగ్రఫీ సమ్మిట్ మ్యాగజైన్‌లో నేను తీసిన "హల్దీ ఫెస్టివల్" ఛాయాచిత్రం ప్రచు రించడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా పలువురు ఆయన ఛాయాచిత్రం ఎంపిక పట్ల హర్ష వ్యక్తం చేశారు.

రైతు కష్టం...వర్షార్పణం

- గాలివాన బీభత్సం.. నెలవాలిన వరి పంట
- ఆందోళన చెందుతున్న రైతులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

అకాల గాలివాన బీభత్సం రైతన్నలను అతలాకుతలం చేసింది. పొలాలు పొట్ట, ఈనే దశలో ఉండగా మరో రెండు వారాల్లో కోత దశలోకి రానున్న వరి పొలాలు గాలివాన బీభత్సానికి దెబ్బతిన్నాయి. మల్హర్, మహాముత్తారం మండలాల్లో వందలాది ఎకరాల్లో శనివారం అర్ధరాత్రి అకాల గాలివాన బీభత్సం సృష్టించడంతో పొలాలు నేలకొరిగాయి. మండలంలోని రుద్రారం, శభాష్ నగర్ గ్రామాలకు చెందిన పలువురి రైతుల ఆరుగాల కష్టం వర్షార్పణమైంది. పంటలు నష్టపోయిన బాసిక రమేష్, బాసిక బాణయ్య,బాసిక స్వామి, పిల్లమర్రి వెంకటస్వామి, అప్పాల మల్లయ్య, బిట్టు రాములు,దుబాసి లక్ష్మీ, దుబాసి ఓదేలు,అప్పాల ఐలయ్య,తిరుపతి,లక్ష్మీ, ఓదేలు, రమేష్,రాజమల్లు, అశోక్,బాణయ్య తదితర రైతులకు చెందిన దాదాపు వంద ఎకరాల్లో పొలాలు నేలకొరగడంతో వారు కన్నీరుమున్నీరైయ్యారు. నేలవాలిన వరిని రక్షించుకునేందుకు రైతులు అవస్థలు పడుతున్నారు. పంట ప్రారంభం నుంచి కోతకు వచ్చే సమయానికి ఎకరాకు రూ.25వేల నుంచి రూ.30 వేల ఖర్చు వస్తోందని రైతులు పేర్కొంటున్నారు. పంట నోటికొచ్చే సమయంలో గాలివాన బీభత్సం ద్వారా తీవ్రంగా



నష్టపోయామని, ప్రభుత్వం వ్యవసాయ శాఖ అధికారులచే సర్వేలు నిర్వహించి పంట నష్టం పరిహారం అందజేయాలని, ప్రభుత్వాన్ని, జిల్లా ఉన్నతాధికారులను రైతులు వేడుకొంటున్నారు.

గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే జీఎస్సార్
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-చిట్యాల

గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఆదివారం మండలంలోని పలు గ్రామాలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తున్నట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలనలో అభివృద్ధి సంక్షేమ ఫలాలు ప్రతీ ఒక్క పేద ప్రజలకు అందేలా చూస్తానని అన్నారు. చిట్యాల మండలం ఆర్అండ్‌బీ రోడ్డు నుండి బావుసింగ్ పల్లి వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు రూ.కోటి 6లక్షలతో శంకుస్థాపన చేశారు. బావుసింగ్ పల్లి గ్రామం నుండి ముచినిపర్తి వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు రూ.కోటి50లక్షలతో శంకుస్థాపన చేశారు. చివరగా ఆర్అండ్‌బీ రోడ్డు నుండి జూకల్ గ్రామం వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు రూ.కోటి25 లక్షలతో శంకుస్థాపన చేశారు. కాంట్రాక్టర్ నాణ్యతతో కూడిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.అనంతరం చిట్యాల మండలం బావుసింగ్‌పల్లి గ్రామంలో పంచాయితీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న గుంటుకు స్వప్న డీఎస్సీ -





2024 ఎస్జీటీ టీచర్‌గా ఎంపిక అయ్యారు. కాగా, బావుసింగ్ పల్లి గ్రామ పర్యటనకు వచ్చిన ఎమ్మెల్యే స్వప్నకు శాలువా కప్పి, స్వీటు తినిపించి అభినందించారు. అనంతరం ఎమ్మెల్యేకు టీచర్ స్వప్న పూల బొకే అందజేశారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకమని, పిల్లలకు విలువలతో కూడిన విద్య అందించి మంచి పేరు తెచ్చుకోవాలని టీచర్ స్వప్నకు ఎమ్మెల్యే సూచించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు కామెడీ రత్నాకర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి దొడ్డికిష్టయ్య, మూల శంకర్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.



నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

గణపురం : భూపాలపల్లి నియోజకవర్గ అభివృద్ధే తన లక్ష్యం అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఆదివారం గణపురం మండలం ధర్మారావుపేట గ్రామం నుండి అప్పయ్యపల్లి వరకు(వయా నగరంపల్లి) రూ.40లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. లక్ష్మారెడ్డిపల్లి గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణం పనులకు రూ.25లక్షలతో శంకుస్థాపన చేశారు. అనంతరం ఇటీవల ఇరిగేషన్ శాఖలో ఏఈఈగా ఉద్యోగం పొందిన ఇదే గ్రామానికి చెందిన కాంతాల రాజశేఖర్ రెడ్డి, డీఎస్సీ -2024 లో ఉపాధ్యాయురాలిగా ఉద్యోగం పొందిన పెంచాల మౌనిక - రమేష్‌ను సన్మానించారు. పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, నాణ్యతలో రాజీపడే ప్రసక్తే లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మేడిపల్లి టోల్‌ప్లాజా ప్రారంభం

నవతెలంగాణ-మల్హర్‌రావు/కాటారం

జాతీయ రహదారిపై మేడిపల్లి వద్ద ఏర్పాటు చేసిన టోల్ ప్లాజా శనివారం ఉదయం నుంచి ప్రారంభమైంది. నేషనల్ అథారిటీ ఆఫ్ ఇండియా వరంగల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ దుర్గా ప్రసాద్, ఎన్హెచ్ఎఐ డీఈ కుమార స్వామి, ఏఈఈ ప్రమోద్, అనూష ప్రాజెక్ట్ మేనేజర్ వెంకటేష్, పీఎస్పై రజన్ కుమార్ ప్రారంభించారు. కొన్ని రోజులుగా ట్రయల్ రన్ నిర్వహించగా ఆకస్మికంగా ఉదయాన్నే ప్రారంభించారు. దెబ్బతిన్న జాతీయ రహదారి మరమ్మతులు చేయకుండానే టోల్ వసూలు చేయడంపై వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

రైతులు, గ్రామస్థుల ఆందోళన...

టోల్ ప్లాజా విస్తరణకు భూములు ఇవ్వాలని నోటీసులు ఇవ్వడంతో రైతులు నిరసన తెలిపి ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో కోల్పోయిన భూములకు తగిన నష్ట పరిహారం అందలేదని,న్యాయం జరిగే వరకు భూములు ఇచ్చేది లేదని స్పష్టం చేశారు. అలాగే గ్రామ సమీపంలో టోల్ ప్లాజా ఉం



డడంతో వ్యవసాయ తదితర పనులకు వెళ్లేందుకు, వాహనాలకు భారంపడే అవకాశం ఉందని వాపోయారు. ఎస్సై అభినవ్ చేరుకొని రైతులు, గ్రామస్థులకు సర్దిచెప్పడంతో ఆందోళన విరమించారు. ఉన్న తాధికారుల ద ష్టికి తీసుకెళ్లి భూ నిర్వాసితుల సమస్యను పరిష్కరిస్తామని డీఈ కుమార స్వామి తెలిపారు.

క్రీడాకారులకు అధిక ప్రాధాన్యత ఇస్తాం

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



రానున్న కాలంలో క్రీడలకు కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యతను ఇస్తుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. 2024 సెప్టెంబర్ 18 నుండి 22 వరకు కేరళ రాష్ట్రంలోని తిరువనంతపురంలో జరిగిన సీనియర్ నేషనల్ స్విమ్మింగ్ వాటర్ పోలో క్రీడలో తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య మ్యాచ్ జరగగా తెలంగాణ జట్టు గెలిచింది. భూపాలపల్లి స్విమ్మర్ పైడిపల్లి సాయి వెంకట్ 5గోల్స్ చేసి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు తీసుకున్నారు. 13 జులై 24 నుండి 14 జులై 2026 వరకు హైదరాబాద్ గచ్చిబౌలిలో జరిగిన స్టేట్ మీట్ స్విమ్మింగ్ పోటీలలో సబ్ జూనియర్ 50 మీటర్ల బెస్ట్ స్ట్రోక్ ఈవెంట్‌లో తాళ్ల వరుణ్ బాబు సిల్వర్ మెడల్ గెలుపొందారు. ఈ సందర్భంగా మంజూరు నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వారిని ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణరావు ఘనంగా సన్మానించారు. జిల్లా క్రీడాకారులు రాష్ట్ర, జాతీ య స్థాయిలో రాణించి భూపాలపల్లికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. సిమ్మర్స్‌ని తీర్చిదిద్దిన కోచ్ పాక శ్రీనివాస్, స్విమ్మింగ్ అసోసియేషన్ సెక్రటరీ మదన్మోహన్‌ను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో క్రీడా ప్రేమికులు జల్ది రమేష్, ప్రశాంత్ రెడ్డి, ప్యారడైజ్ వేణు, తిరుపతి, శ్రీరాములు, ఎస్ఎస్ఆర్ సంపత్‌రావు, చల్లూరి మధు, కృతరాజు సాంబమూర్తి, బుర్ర కొమరయ్య, ముం జాల రవిందర్, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య సేవలు అభినందనీయం

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



ఉచిత వైద్య సేవలు చేయడం అభినందనీయనమని ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణరావు అన్నారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కొమురయ్య భవన్‌లో హన్మకొండ లోని అపోలో రీచ్ ఎస్ఎస్ఆర్ హాస్పిటల్ ఆధ్వ ర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా భూపాల పల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఉచిత వైద్య సేవలు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. పట్ట ణ ప్రజలు ఈ ఉచిత ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ఎంతో ఉపయోగ కరమని అన్నారు. వైద్య శిబిరాల్లో ముందస్తు ఆరోగ్య పరీక్షలు చేసుకోవడం వల్ల సకాలంలో వ్యాధి నిర్ధారణ జరుగుతుందని తద్వారా సకాలంలో చికిత్స పొం దవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయినేని సంపత్‌రావు, టీపీసీసీ సభ్యులు చల్లూరి మధు, కౌన్సిలర్లు ముంజల రవీందర్, దాట్ల శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు బుర్ర కొమురయ్య, అంబాల శ్రీనివాస్, అప్పం కిషన్, కాంగ్రెస్ పార్టీ నేతలు, ఎస్ఎస్ఆర్ అపోలో రీచ్ వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణకారుల వెల్ఫేర్‌బోర్డు ఏర్పాటు చేయాలి

- స్వర్ణకార సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాఘవాచారి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



స్వర్ణకారుల వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలని స్వర్ణకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వింజమూరి రాఘవాచారి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రం లోని సింగరేణి ఫ్యాంక్షన్ హాల్‌లో జయ శంకర్ భూపాలపల్లి జిల్లా స్వర?కర సంఘం నూతన కార్యవర్గం ప్రమాణస్వీకార కార్యక్రమంలో స్వర్ణకార సంఘం రాష్ట్ర అధ్యక్షులు వింజయామూరి రాఘవాచారి ముఖ్య అతిథిగా హాజరై స్వర్ణ కార సంఘం జెండా ఆవిష్కరించి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారం భించారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు రామగిరి సదానందచారి, ప్రధాన కార్య దర్శిగా కట్ట శంకర మూర్తితో ప్రమాణ స్వీకారం చేయించారు. జిల్లా అధ్య క్షులు రామగిరి సదానందాచారి ఉపాధ్యక్షులు, కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమాజంలో స్వర్ణకారుల పాత్ర కీలకంగా ఉంటుందని అన్నారు. ప్రతి గ్రామంలో పూర్వం నుండి స్వర్ణకారులు ప్రతి శుభకార్యాలలో అభరణాలు తయారుచేసి అం దించడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. ప్రస్తుత పరిస్థితులలో స్వర్ణ కారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారి సంక్షేమానికి స్వర్ణకారుల వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షులు రామగిరి సదానంద చారి మాట్లాడుతూ... తనకు బాధ్యతలు అప్పగించిన సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. స్వర్ణకారుల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధానకార్యదర్శి చేపూరి వెంకట స్వామి, కోశాధికారి గొట్టి ముక్కుల చంద్ర శేఖర్, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు కట్ట ఈశ్వర చారి, స్వర్ణకారుల సంఘం జిల్లా కోశాధికారి కొండపాక రాజేష్, పట్టణ సంఘం నాయకులు, కార్యవర్గ సభ్యులు ఆరు జిల్లాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు

గ్రూప్-1 అభ్యర్థులపై లాఠీచార్జీని ఖండిస్తున్నాం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలను 55 జీవో ప్రకారం నిర్వహించాలని కోరుతూ ఆందోళన చేస్తున్న అభ్యర్థులపై లాఠీచార్జీ చేయడాన్ని సీపీఐ(ఎం) జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని, ఆ పార్టీ సీపీఐ(ఎం) జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి బందు సాయిలు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రం లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. 29 జీవో ప్రకారం జనరల్ కోటాలో ఎంపికైన రిజర్వ్ అభ్యర్థిని జనరల్ కోటాలో పరిగణిం చకుండా రిజర్వ్ కోటాలో పరిగణించడం వల్ల ఇతర రిజర్వుడ్ అభ్యర్థులు నష్ట పోయే ప్రమాదముందని తెలిపారు. కావున 29 జీవోను రద్దు చేసి గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. యూపీఎస్సీ తరహాలోనే ప్రిలిమ్స్ హాల్ టికెట్ నెంబర్లను ఆన్సర్ బుక్లెట్లపై ముద్రించి అభ్యర్థులకు మెయిన్స్ పరీక్షలను నిర్వహించాలని కోరారు. సమస్యల పరిష్కారానికి పోరాటం చేస్తున్న అభ్యర్థులపై లాఠీచార్జీ చేయడం సరైంది కాదని తెలి పారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అభ్యర్థులతో చర్చలు జరిపి సమస్యను పరి ష్కరించాలని సూచించారు. నిరుద్యోగుల పట్ల బీజేపీ నాయకులు మొసలి కన్నీరు కారుస్తూ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల కల్పనలో నిరుద్యోగుల సమ స్యలను విస్మరించి బాధ్యత నుండి తప్పుకుంటుందని అన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాల కల్పన ఎప్పుడు చేస్తారో తెలిపాలని డిమాండ్ చేశారు.



వృద్ధాశ్రమానికి చేయూత

నవతెలంగాణ-భూపాలపల్లి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో కొనసాగుతున్న అమృత వర్షిని వృద్ధాశ్రమానికి చేయూత వెల్ఫేర్ సొసైటీ చైర్ పర్సన్ దరావత్ శాంతి ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యాన్ని అందించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని అమ త వర్షిని వృద్ధాశ్రమంలో నిర్వాహకులు కుసుమ శ్యామ్ ప్రసాద్‌తోపాటు వృద్ధులకు అందించారు. వృద్ధాశ్రమానికి ఎల్లవేళలా తనవంతు సహాయ సహకారాలు అందజేస్తానని శాంతి భరోసా ఇచ్చారు.

ముదిరాజ్ యూత్ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మల్హర్‌రావు

ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బండ ప్రకాష్ ఆధ్వర్యంలో భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా నూతన యూత్ కమిటీ అధ్యక్షులుగా మారబోయిన ధనంజయ్ జిల్లా ఉపాధ్యక్షులుగా ముద్రవేణి సురేష్ ,ప్రధాన కార్యదర్శిగా పిట్టల కేశవులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముదిరాజ్ మహా సభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లబోయిన అశోక్ ముదిరాజ్ గారు,జిల్లా అధ్యక్షులు జోరుక సదయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల రాజమౌళి,మరియు మలహార్ మండల అధ్యక్షులు అక్కినేని సమ్మయ్య ముదిరాజ్ పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ యువకడు మృతి

నవతెలంగాణ-మల్హర్‌రావు

చికిత్స పొందుతూ ఓ యువకుడు మృతిచెందిన సంఘటన మండలం రుద్రారం గ్రామ పంచాయతీ పరిధిలోని చిగురుపల్లి గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. కొయ్యూరు ఎస్సై నరేష్ కథనం ప్రకారం కుర్రి రవితేజ (20) అనే యువకుడు పెద్దపేట గ్రామానికి చెందిన ఓ అమ్మాయిని ప్రేమించి పెళ్లి చేసుకుందామని ఈనెల 5న ఇంటికి తీసుకోని వచ్చాడు. దీంతో గ్రామంలో ఉండే అమ్మాయి బంధువులు దాడి చేయడంతో అవమానం భరించ లేక భయంతో రవితేజ గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. గమించిన కుటుంబ సభ్యులు అతన్ని భూపాలపల్లి ఆస్పత్రిలోచికిత్స చేయించారు. వైద్యుల సూచనల మేరకు మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజీఎంకు తరలించి చికిత్స అందించారు. చికిత్స అందించిన ప్రయోజనం లేదని వైద్యులు తెలుపడంతో ఈనె 19న రవితేజను ఇంటికి తీసుకురాగా మరణించాడు.. మృతుని తండ్రి శంకర్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలియపారు.

ముదిరాజ్ మహాసభ యువత విభాగం ఉపాధ్యక్షుడిగా జోడు ప్రదీప్

నవతెలంగాణ-గణపురం



తెలంగాణ ముదిరాజ్ మహాసభ జయశంకర్ జిల్లా భూపాలపల్లి యూత్ ఉపాధ్యక్షుడిగా జోడు ప్రదీప్ ముది రాజ్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముదిరాజ్, రాష్ట్ర ముదిరాజ్ మహాసభ యువత విభాగం అధ్యక్షులు పండుగ బాలు ముదిరాజ్ ఆదివారం నియామక పత్రం అందజేశారు. ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు జోరుక సదయ్య ముదిరాజ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్ ముదిరాజ్ హాజర య్యారు. ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడిగా జోడు ప్రదీప్ ముదిరాజ్ ను నియమించినట్లు తెలిపారు. ప్రదీప్ ముదిరాజ్ మాట్లాడుతూ బాధ్యతలు అప్పగించిన తెలంగాణ ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు డాక్టర్ బండా ప్రకాష్ ముదిరాజ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు జోరుకా సదయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు చాడ కిష్టస్వామి మత్స్యశాఖ జిల్లా చీఫ్ ప్రమోటర్ చేలుకల పాణి, మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల రాజమౌళి, ఉపాధ్యక్షులు జోడు శ్రీను, సాద మల్లయ్య గణపురం మండల అధ్యక్షులు బోయిని సాంబయ్య, జిల్లా యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ దార్ల ఆనంద్, జిల్లా యూత్ అధ్యక్షులు ధనుంజయ్ ప్రధాన కార్యదర్శి పిట్టల కేశవులు తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ
సోమవారం అక్టోబర్ 21, 2024
www.navatelangana.com

సంక్షిప్త వార్తలు...

ప్రజాదరణ ఓర్వలేకనే విమర్శలు

బిఆర్ఎస్ నాయకుల వల్లే శ్రీను ఆత్మహత్య

శవరాజకీయాలను ప్రోత్సహిస్తున్న ఎర్రబెల్లి

అర్థరహిత విమర్శలు చేస్తే సహించేది లేదు : కాంగ్రెస్

నవతెలంగాణ-పాలకుర్తి



పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిలకు ప్రజల నుండి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకనే మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు దిగజారుడు విమర్శలు చేయి స్తున్నాడని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ విమర్శించారు. ఆదివారం మండల కేంద్రంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావులతో కలిసి మాట్లాడారు. చిల్లర రాజకీయాలకు నియోజకవర్గంలోని బీఆర్ఎస్ నాయకులు ఒడిగడుచున్నారని మండిపడ్డారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గం ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మామిడాల యశస్విని రెడ్డిని భారీ మెజారిటీతో ప్రజలు ఎన్నుకుని బీఆర్ఎస్కు గుణపాఠం చెప్పినప్పటికీ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావులో మార్పు రాలేదని తెలిపారు. 75 ఎకరాల్లో స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాన్ని ప్రారంభించి పాలకుర్తి నియోజకవర్గం లోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఎమ్మెల్యే ఎస్ఎస్సి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డిలు శ్రీకారం చుట్టారని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యేలు పరిపాలిస్తున్నారని బిఆర్ఎస్ నాయకుల విమర్శలను ఖండించారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో పాలకుర్తి నియోజకవర్గం లో ఎర్రబెల్లి దయాకర్ రావుకు అత్యంత సమీప బంధువులు ఎనిమిది మంది ఎమ్మెల్యేలుగా చలామణి అయ్యారని తెలిపారు. కొడకండ్ల మండలం ముండ్రాయి గిర్ని తండాకు చెందిన ఎంబీబీఎస్ విద్యార్థిని డాక్టర్ ప్రీతి భాయ్ ఆత్మహత్య చేసుకోవడంతో ఆ కుటుంబానికి చెందిన 40 లక్షల నష్టపరి హారంలో కేవలం 10 లక్షలు ప్రీతి బై కుటుంబానికి అందజేసి 30లక్షలు కాజేసిన ఘనత మాజీ మంత్రి ఎర్రబెల్లికి దక్కిందన్నారు. బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు దాడి చేయడం వల్లనే కొండాపురం గ్రామ శివారు మేకల తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త లాకావత్తు శ్రీను పెట్రోలు పోసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. కాంగ్రెస్ పార్టీపై బురదజల్లే ప్రయత్నం చేస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు రాజేష్నాయక్, రైతుబంధు సమితి మండల మాజీ కోఆర్డినేటర్ యాకాంతరావు, దేవస్థాన మాజీ చైర్మన్ కృష్ణమూర్తి, సేవాదళ్ రాష్ట్ర నాయకులు ఆదినారాయణ, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు కుమార్, మాజీ ఎంపీపీలు సోమయ్య, శ్రీనివాస్ గౌడ్ ,ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు భాస్కర్ నాయక్, దేవస్థాన అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ వెంకటేశ్వర్లుగౌడ్, దేవస్థాన మాజీ డైరెక్టర్ శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి, పాలకుర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగన్నగౌడ్, పాల్గొన్నారు.

రాజకీయ లబ్ధి కోసమే విమర్శలు : రాజేష్నాయక్

రాజకీయ లబ్ధి కోసమే బీఆర్ఎస్ నాయకులు పొంతన లేని విమర్శలకు పాల్పడుతున్నారని ఎస్టీ సెల్ పాలకుర్తి నియోజకవర్గం అధ్యక్షులు ధారావతు రాజేష్ నాయక్ విమర్శించారు. ఆదివారం మండల కేంద్రంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో ఆయన మాట్లాడారు. పాలకుర్తి నియోజకవర్గానికి సేవ చేసేందుకు వచ్చిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డిలను విమర్శించడం దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం అన్నారు. గిరిజన వ్యతిరేకిగా జీసిసి మాజీ చైర్మన్ గాంధీ నాయక్ పాల్పడ్డాడని, అప్పటి మంత్రి ఎర్రబెల్లి దయాకర్రావు మెప్పుకోసం ప్రీతి బాయి కుటుంబానికి ఇలాంటి న్యాయం జరగకుండా గాంధీ నాయక్ కుట్ర చేశాడని ఆరోపించారు. వచ్చిన ఐదు సబ్సిడీ ట్రాక్టర్లను ఆయన కుటుంబానికే కేటాయించుకున్నాడని తెలిపారు. ప్రశ్నించిన వారిపై దాడులు చేయించి అక్రమ కేసులు బనాయించాడని విమర్శించారు. బీఆర్ఎస్ నాయకులను కాపాడేందుకే మాజీ మంత్రి దయాకర్ రావు కిందిస్థాయి నాయకులతో కాంగ్రెస్ పార్టీని విమర్శించేందుకు కుట్రలు చేస్తున్నారని తెలిపారు. ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు భాస్కర్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కుమారస్వామి గౌడ్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాఘవరావు, మాజీ సర్పంచ్ లు కిషన్ నాయక్, యాకాంతా రావు, నాయకులు యాకసోమయ్య, శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే స్పందించాలి : సీపీఐ(ఎం), బీఆర్ఎస్

నవతెలంగాణ-జఫర్గఢ్

మండల కేంద్రంలోని ఆర్టీసీ స్థలాన్ని కబ్జా చేస్తున్న వ్యక్తులపై వెంటనే చర్యలు తీసుకొని ఆర్టీసీ స్థలంపై ఎమ్మెల్యే కడియం శ్రీహరి వెంటనే స్పందించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్లెపాటి జయపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఆర్టీసీ స్థలాన్ని ప్రైవేటు వ్యక్తులు కబ్జా చేయడం జరిగింది. ఆ స్థలాన్ని గ్రామ ప్రజలు, వివిధ పార్టీల నాయకులు సందర్శించి పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఆర్టీసీ స్థలాన్ని కబ్జాకోర్లు స్వాధీనం చేసుకోవడానికి ప్రైవేటు వ్యక్తులు కనీలు నాటడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. సదరు వ్యక్తులపై ఆర్టీసీ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత పాలకులు బస్టాండ్ దురుద్దేశంతోనే కూల్చివేయడం జరిగిందన్నారు. దానిని అదునుగా చేసుకొని సంబంధిత ప్రైవేట్ వ్యక్తులు ఆర్టీసీ స్థలాన్ని కబ్జా చేయడం జరుగుతుందని వాపోయారు. సంబంధిత అధికారులు ఆర్టీసీ స్థలాన్ని కాపాడాలని కోరారు. లేదంటే వారం రోజులు చూసి ఆర్టీసీ స్థలాన్ని పేద ప్రజలకు పంచుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాట సుధాకర్,పెంతల రాజకుమార్, సింగారపు శ్రీధరు, కొత్వాల కుమారు, సింగారపు శీను ,కాట క ష?, అన్నెబోయిన మనోజ్ ,నీలం శేఖర్, కుల్ల చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

డీఎస్సీ-2024 అభ్యర్థులకు సన్మానం

నవతెలంగాణ-కొడకండ్ల

2024 డీఎస్సీలో ఎస్జీటీలుగా నూతన ఉపాధ్యాయులుగా నియామకమైన ఉపాధ్యాయులకు మండల కేంద్రానికి చెందిన భగత్ సింగ్ యూత్ అద్వర్యంలో వారిని శాలువాతో సన్మానించి యూత్ సభ్యుల అభినందనలు తెలిపారు. ఎస్జీటీ ఉపాధ్యాయులైన కొక్కుల రాజశేఖర్ కొక్కుల లావణ్య మహమ్మద్ రిథాన్ నౌస్య పడమటింటి శ్యాముల్ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

పేద కుటుంబంలో వికసించిన సౌజన్య

నవతెలంగాణ-బచ్చన్నపేట

పేద కుటుంబంలో వికసించిన కుసుమం తేలుకంటి సౌజన్య అని గ్రామ పంచాయతీ ఉద్యోగుల జేఏసీ జిల్లా నాయకులు కొమురెల్లి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండలం లోని అలింపూర్ గ్రామ తోటి ఉద్యోగి కారోబార్ మురళి చిన్న కుమార్తె సౌజన్య 2024 డీఎస్సీలో ఎస్జీటీ ఉద్యోగం పొందినందుకు ఆమెతోపాటు, ఆమె తండ్రి మురళిని సన్మానించారు. జనగామ జిల్లాలోనే 4వ ర్యాంకు సాధించి అందరి మన్ననలు పొందిందని కొనియాడారు. చదువుకు. ఉద్యోగానికి పేదరికం అడ్డురాదని నిరూపించిందన్నారు. ఈ కార్యక్రమంలో కారోబార్లు కొండ లలిత, గొల్లపల్లి బాబూగౌడ్, ముక్క నాగయ్య, గుజ్జుక శ్రీనివాస్, వనం చంద్ర శేఖర్, కాళ్ళ ప్రభాకర్, టేకులపల్లి రాజు, శ్రీనివాస్ సురేష్ పాల్గొన్నారు.

బహుజన రాజ్య స్థాపనకు పోరాటం

నవతెలంగాణ - స్టేషన్ ఘనపూర్

బహుజన రాజ్యస్థాపనకై కలిసికట్టుగా పోరాటం చేద్దామని బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ జలగం ప్రవీణ్ పిలుపునిచ్చారు. ఆదివారం నియోజక వర్గ కేంద్రంలో సమావేశం నిర్వహించారు. ముందుగా మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాన్యశ్రీ కాన్షీరాం స్ఫూర్తితో సాగుదామని అన్నారు. బహుజనులందరూ ఏకం కావాలని కోరారు. రానున్న రోజుల్లో గ్రామ,గ్రామాన బహుజన జెండా ఎగురేస్తామని అన్నారు. అనంతరం నియోజక వర్గ నూతన కమిటీ నియోజక వర్గ ప్రధాన కార్యదర్శిగా గువ్వల భిక్షపతి, ఆర్గనైజింగ్ సెక్రటరీ పంగ రాజశేఖర్, కార్యదర్శిగా మడుగుల కిరణ్ కుమార్, శాగంటి వెంకటేష్, కోశాధికారిగా మోతే రాజ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో చెరుపల్లి అశోక్ చక్రవర్తి, కలకోల రాజశేఖర్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

నాలాలపై అక్రమ నిర్మాణాలు తొలగించాలి

కేవీపీఎస్ పట్టణ కార్యదర్శి బొట్ల శ్రావణ్ కుమార్

నవతెలంగాణ-జనగామ



జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ చౌరస్తాలో చేపట్టిన అక్రమ నిర్మాణాలను తొలగించాలని కెవిపిఎస్ పట్టణ కార్యదర్శి బొట్ల శ్రావణ్ కుమార్ డిమాండ్ చేశారు.ఆర్టీసీ చౌరస్తాలో నాలాలపై నిర్మించిన అక్రమ కట్టడాలను కేవీపీఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ కొంత కాలంగా సూర్యాపేట రోడ్లో ఇరుపక్కల రోడ్లమీద నిర్మాణాలు చేస్తూ రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తున్నారు అన్నారు. ప్రధానంగా ఎస్ఎస్ వైన్ షాప్ ఎదుట పాన్ డబ్బా కోసం అక్రమ నిర్మాణాన్ని చేశారని తెలిపారు. షాప్ యజమానులు ప్లాట్‌పారంలేకుండా షాపుల ముందు అక్రమ కట్టడాలు చేపట్టారని అన్నారు. దీని ద్వారా ప్రజలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందన్నారు. తక్షణమే మున్సిపల్ అధికారులు స్పందించి నిర్మాణాలు తొలగించాలని డిమాండ్ చేశారు.

విద్యా రంగం పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం వీడాలి

విద్యా పరిరక్షణ కమిటి రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

నవతెలంగాణ-జనగామ



ప్రభుత్వ విద్యా రంగాన్ని కాపాడడంలో ప్రభుత్వ నిర్లక్ష్యం వీడాలి అని తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ జనగామ జిల్లాశాఖ రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు అభిప్రాయపడ్డారు. ఆదివారం జనగామ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ రంగ విద్యా పరిరక్షణ పై రౌండ్ టేబుల్ సమావేశం విద్యాపరిరక్షణ కమిటి అధ్యక్షులు బి లక్ష్మయ్య అధ్యక్షత నిర్వహించారు. విద్యా పరిరక్షణ కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇప్ప రాంరెడ్డి, టీఎస్ యుటీఎఫ్ జిల్లా అధ్యక్షులు పి. చంద్రశేఖర్, టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి శ్రీనివాస్, అధ్యాపక జ్వాల సంపాదకురాలు కళావతి, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు అహల్య, సోషల్ వర్కర్ షాధిక్ అలీ తదితరులు పాల్గొని మాట్లాడారు. 30వేల పాఠశాలలను నిర్లక్ష్యానికి గురిచేస్తూ మండలానికి ఒక ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను, నియోజకవర్గానికో ఇంటర్నేషనల్ పాఠశాలను ఏర్పాటు చేస్తూ విద్యా రంగంలో మరో అంతరాల దొంతరను చేర్చడం శోచనీయమన్నారు. విద్యా రంగానికి బడ్జెట్ లో 15 శాతం నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 7.3 శాతం నిధులు కేటాయించడం విద్యారంగా నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు.ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణ పేరుతో రేషనలైజేషన్ జీవో 25 ను అమలు చేయడం గత పాలకుల విద్యా వ్యతిరేక విధానాలకు భిన్నంగా ఏమి లేవన్నారు. విద్యా రంగాన్ని కాషాయీకరించడానికే సిలబస్ నుండి డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతాన్ని, పీరియాడిక్ టేబుల్ని తొలగించారన్నారు. కేంద్రీకరణ, కార్పోరేటీకరణ, కాషాయీకరణకు దోహదపడే జాతీయ విద్యా విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలుచేయరాదన్నారు. బడ్జెట్లో కేంద్ర ప్రభుత్వం 10 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 20 శాతం నిధులు కేటాయించాలన్నారు. 1 నుండి 3 తరగతులను అంగన్ వాడీ కేంద్రాల్లో కలిపి ప్రాథమిక విద్యను ధ్వంసంచేయకూడదన్నారు. విద్యా బోధనాభ్యసన కార్యక్రమాలకు విఘాతం కలిగించే అనాలోచిత, అసంబద్ధ, అశాస్త్రీయ విధానాలను ప్రభుత్వం విడనాడాలన్నారు. ఈ సమావేశంలో సిపిఐ టౌన్ కమిటీ నాయకులు సోమయ్య, యంఆర్ పియస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ళ ఉపెందర్,విద్య పరిరక్షణ కమిటీ నాయకులునాగులరాజు, చొక్కయ్య, అప్సర్, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య

నవతెలంగాణ- స్టేషన్‌ఘనపూర్





అబద్ధపు మాటలతో రైతులను మోసం చేస్తూ రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చారని మాజీఉప ముఖ్యమంత్రి, మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య అన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు ఆదివారం రఘునాథపల్లి మండల కేంద్రంలో నియోజకవర్గస్థాయి నిరసన వ్యక్తం చేశారు. అలాగే స్టేషన్ ఘనపూర్, చిల్పూర్ మండలాల్లో బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున ధర్నా, రాస్తారోకో నిర్వహించి, సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రైతులకు, నిరుద్యోగులకు లేని పోని హామీలిచ్చి అధికారంలోకి వచ్చినాక నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ పాలనలో రైతులకు ఏడాదికి పంట పెట్టుబడి సాయంగా రూ.10 వేలు ఇస్తే, కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే రూ.15 వేల ఇస్తామని కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చారన్నారని విమర్శించారు. రాష్ట్రంలో రుణమాఫీ ఎక్కడ కూడా పూర్తిస్థాయిలో మాఫీ చేయలేదని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కమిటీల పేరిట రైతులను మోసం చేస్తూ రైతు భరోసాను ఇవ్వకుండా డ్రామాలు చేస్తుందని అన్నారు. తక్షణమే పూర్తిస్థాయిలో రైతు రుణమాఫీ, రైతు భరోసా నిధుల్ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సీనియర్ నాయకులు ఆకుల కుమార్, జనగాం యాదగిరి, మాజీ ప్రజా ప్రతినిధులు మారపాక రవి, ఎర్రోళ్ల కుమార్ గౌడ్, చల్లా చందర్ రెడ్డి, మండల అధ్యక్షులు మాచర్ల గణేష్, సురేష్ కుమార్, బంగ్లా శ్రీను, మునిగెల రాజు, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై రాస్తారోకో

లింగాలఘణపురం : రైతాంగాన్ని నిర్లక్ష్యం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయకుండా రైతుబంధు ఎగవేతపై బీఆర్ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మండలంలో ఆదివారం బీఆర్ఎస్ నాయకులు రాస్తారోకో చేపట్టి రోడ్ పై బైఠాయించి నిరసన తెలిపారు. మండల కేంద్రంలోని జనగామ మోత్కూర్ ప్రధాన రహదారిపై, జనగామ సూర్యాపేట జాతీయ రహదారిపై వడిచర్ల గ్రామంలో నాయకులు రాస్తారోకో చేస్తూ ఆందోళన నిర్వహించారు. పార్టీ జిల్లా నాయకులు ఉపేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ వరి పంటకు బోనస్ 500 రూపాయలతో పాటు రైతుబంధు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు శ్రీహరి మహేష్, కోఆర్డినేటర్ వీరయ్య నాయకురాలు భాగ్యలక్ష్మి, మండల నాయకులు శేఖర్ ఎడ్ల రాజు, యాదగిరి, శ్రీశైలం రాహుల్, విజయ్ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



మాయామంత్రం లేదు... ఉన్నదంతా సైన్స్

సీఐ దామోదర్ రెడ్డి

నవతెలంగాణ-జనగామ

సమాజంలో మాయామంత్రాలు లేవని జరిగేదంతా సైన్సు సూత్రం పైనే ఆధారపడి ఉంటుందని సిఐ దామోదర్ రెడ్డి అన్నారు. మంత్రాల పేరుతో భయాందోళనలకు గురియైన పెంబర్తి మహాత్మా జ్యోతిబాపూలే బాలుర పాఠశాలలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు రవీందర్ అధ్యక్షత ఆదివారం ఏర్పాటు చేసిన అవగాహన, మేజిక్ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా దామోదర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ మంత్రాలు ,మాయలు ,యంత్రాల పేరుతో ప్రజలలో పేరుకుపోయిన భయాందోళనలను తొలగించడం, శాస్త్రీయ దక్పథాన్ని పెంచడంలో జనవిజ్ఞాన వేదిక కృషి అభినందనీయమని అన్నారు. ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని ,డబ్బు దండుకోవాలనే కొంతమంది మాయలు, మంత్రాల పేరుతో వ్యాపారం చేస్తున్నారని అన్నారు. మూఢ నమ్మకాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.,చదువుకోవడం ద్వారా వాటిని అర్థం చేసుకోవచ్చునని తెలిపారు. మరో అతిథి కల్నల్ డాక్టర్ భిక్షపతి మాట్లాడుతూ శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలన్నారు. విద్యార్థులలో శాస్త్రీయ విజ్ఞానం పెంపుదల కోసం ఉపాధ్యాయులు మరింత శ్రమించాలని సూచించారు. గ్రామీణ నేపథ్యం ఉన్న విద్యార్థులలో మూఢ నమ్మకాల పట్ల చైతన్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం మెజీషియన్ చంద్రయ్య చేసిన మేజిక్ ప్రదర్శన విద్యార్థులను ఆలోచింపజేసింది. ప్రతి మేజిక్ వెనుక ఉన్న రహస్యాన్ని విడమరిచిచెప్పడం ద్వారా విద్యార్థులలో మూఢ నమ్మకాలు లేవనే నమ్మకాన్ని విద్యార్థుల్లో కలిగించారు. అనంతరం విద్యార్థులు మాకొరకు ఏర్పాటు చేసిన ప్రదర్శన మాలో విశ్వాసాన్ని పెంచిందని, మంత్రాలను, మాయలను నమ్మమని, సైన్స్‌ను మాత్రమే నమ్ముతామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జెవివి రాష్ట్ర కార్యదర్శి ఆకుల శ్రీనివాస రావు, జనగామ మండల విద్యాధికారి రాజేందర్, జెవివి జిల్లా గౌరవాధ్యక్షులు సాంబరాజు యాదగిరి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉమాదేవి, కోశాధికారి లక్ష్మణ్ జి, ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ రావు, కళాశాల ప్రిన్సిపాల్ చంద్రమౌళి, బాధ్యులు బాల రాజు, శ్రీనివాస చారి, కనకయ్య, సరస్వతి, అంజనేయా చారి, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీను మృతికి బాధ్యులైన నలుగురి అరెస్ట్

వర్ధన్నపేట ఏసీపీ నర్సయ్య



నవతెలంగాణ-పాలకుర్తి

పాలకుర్తి మండలం లోని కొండాపురం గ్రామ శివారు మేకల తండాకు చెందిన లాకావత్ శ్రీను మృతికి బాధ్యులైన నలుగురిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపామని వర్ధన్నపేట ఏసీపి అంబటి నరసయ్య తెలిపారు. ఆదివారం రాత్రి అరెస్ట్ అనంతరం పాలకుర్తి సీఐ గట్ల మహేందర్ రెడ్డి తో కలిసి మాట్లాడుతూ.. మృతుడు శ్రీను ను టీఎస్‌కే తండాకు చెందిన గుగులోతు హుస్సేన్, నర్సింగాపురంతండాకు చెందిన మాలోతు వినోద్, టీఎస్ కే తండాకు చెందిన గుగులోతు విజయ, నర్సింగాపురం తండాకు చెందిన మాలోతు మంగ్రి, నర్సింగాపురం తండాకు చెందిన భూక్య మహేష్, ఎల్లమ్మ గడ్డ తండాకు చెందిన సునావత్ గణేష్ అకారణంగా కొట్టారన్నారు. శ్రీను ఈనెల 18న ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడి చికిత్స పొందుతూ మృతి చెందాడని తెలిపారు. భార్య కాపురానికి రాకపోవడంతో శ్రీను తరచు అత్త మామ ఇంటికి వెళ్లేవారని తెలిపారు. శ్రీను మృతికి కారకులైన వ్యక్తులు రాధికను కాపురానికి వెళ్లకుండా చేశారని వివరించారు. శ్రీను మృతికి కారకులైన ఆరుగురిపై కేసు నమోదు చేశామని నలుగురిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించామని తెలిపారు. ఒకరిని జువైనల్ హోమ్‌కు తరలించామని, మరొకరు పరారీలో ఉన్నాడని తెలిపారు. క్షణికావేశాలతో తొందరపాటు నిర్ణయాలు తీసుకొని తల్లిదండ్రులకు కడుపుకోత కాకుండా చూడాలని సూచించారు. పరారీలో ఉన్న గణేష్ ను అరెస్టు చేస్తామని అన్నారు. మృతుడి సోదరుడు సోమన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి అరెస్టు అనంతరం రిమాండ్‌కు పంపించామని తెలిపారు.

మతోన్మాద బీజేపీ దేశానికే ప్రమాదం

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి కనకారెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్



మతోన్మాద బీజేపీతో దేశానికి అత్యంత ప్రమాదకరమని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి విమర్శించారు. ఆదివారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో పార్టీ పాలకుర్తి మండల మహాసభ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ స్మారక భవనంలో సోమసత్యం అధ్యక్షత జరిగింది. మహాసభల సూచికగా ఐలమ్మ భవన్ నుండి గుడివాడ చౌరస్తా వరకు ర్యాలీగా వెళ్లి అనంతరం అమరవీరుల స్థూపం వద్ద పార్టీ జెండాను మోకు కనకారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలకుర్తి ప్రాంతానికి వీరోచిత పోరాట చరిత్ర ఉందన్నారు. అమెరికా ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల మధ్య యుద్ధాలను సృష్టిస్తుండగా కమ్యూనిస్టు చైనా ప్రభుత్వం మాత్రం శాంతి స్థాపనకు కృషి చేస్తుందన్నారు. ఇజ్రాయిల్ ఇరాన్ మధ్య ఉగ్రేన్- రష్యా మధ్య యుద్ధాలను అమెరికానే ప్రోత్సహిస్తుందని విమర్శించారు. లౌకిక రాజ్యాంగ ఉన్న మన దేశానికి బిజెపి ప్రభుత్వం మతతత్వ విధానాలతో పాలిస్తుందని అన్నారు. దీనివలన భారత పౌరులకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. యూపీఏ ప్రభుత్వానికి కమ్యూనిస్టులు మద్దతు పలికారని ఆ సమయంలో దేశ పేద ప్రజలకు ఉపయోగపడే అనేక చట్టాలు వచ్చాయన్నారు. అందులో ఉపాధి హామీ పథకం చట్టం, అటవీ హక్కుల చట్టం, సమాచార హక్కు చట్టం, కార్మిక చట్టాలు వచ్చాయన్నారు. బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో హైడ్రా పేరుతో పేద ప్రజల ఇళ్లను కూల్చుతుందని ఈ చర్యలను వ్యతిరేకిసున్నట్టు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటలతో కాలం ఎల్ల దీస్తుందని విమర్శించారు. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు, కొత్త పెన్షన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం(జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, సింగారపు రమేష్, జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మునిగల రమేష్, కొడపాక యాకయ్య, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, సోమసత్యం, మాసంపల్లి నాగయ్య, బెల్లి సంపత్, ముస్కు ఇంద్రారెడ్డి, చిట్యాల సంధ్యారాణి, కే. మల్లేష్, జంపయ్య, కొమురయ్య, శాంతమ్మ, కొమురయ్య, పద్మ తదితరులు పాల్గొన్నారు

జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నియామక ప్రక్రియ నిలిపేయాలి

ప్రజా సంఘాల జిల్లా నాయకులు

ఎదునూరి మదార్

నవతెలంగాణ-పాలకుర్తి

జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రిజర్వేషన్ ప్రకారం బీసీఏ సామాజిక తరగతులకు కేటాయించి వారిని విస్మరించి నిబంధనలకు విరుద్ధంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకమండలి చైర్మన్‌ను నియమించే ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని ప్రజా సంఘాల జిల్లా నాయకులు ఎదునూరి మదార్ అన్నారు. ఆదివారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయ మార్కెట్ కమిటీల పాలకమండలి నియమాకం సంబంధించిన రిజర్వేషన్లను ప్రభుత్వం జీవో విడుదల చేసిందని తెల్లిరు . ఇందులో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బిసి ఏ సామాజిక తరగతులకు కేటాయించారన్నారు. కాగా నిబంధనలకు విరుద్ధంగా రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ హక్కులను ఉల్లంఘించి బీసీ డీ చెందిన వ్యక్తి శివరాజు యాదవ్‌ను ఏ విధంగా చైర్మన్ గా నియమిస్తారని ప్రశ్నించారు. జిల్లా కలెక్టర్ సంబంధిత వ్యవసాయ శాఖ జిల్లా అధికారి రొటేషన్ పద్ధతిలో బీసీ సామాజిక తరగతికి చెందిన వ్యక్తి చైర్మన్ అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. ప్రభుత్వం కేటాయించిన రిజర్వేషన్‌ను అధికార కాంగ్రెస్ పార్టీ వాళ్లు తప్పుడు పద్ధతిలో, తుంగలో తొక్కడం చూస్తే బిసి ఏ సామాజిక తరగతులను అవమానపరిచే విధంగా ఉందన్నారు. ఇప్పటికైనా పునరా ఆలోచన చేసి శివరాజ్ యాదవ్ నియామకాన్ని రద్దు పరచి బిసి-ఏ సామాజిక తరగతులకు చెందిన వారిని చైర్మన్ గా నియమించాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంత కుమారికి, మార్కెటింగ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జిల్లా ఇన్‌చార్జి మినిస్టర్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో (మేదరి)మహేంద్ర సంఘం మండల అధ్యక్షులు రేపాల అశోక్, నాయీబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షులు గొల్లపెల్లి సోమశేఖర్, ప్రధాన కార్యదర్శి జంపాల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

మాణిక్యపురం ఉద్యోగులకు సన్మానం

మాజీ జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి

నవతెలంగాణ-లింగాలఘణపురం



ఈ మధ్య కాలంలో రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన డీఎస్సీ ఫలితాలు విడుదల చేసిన సందర్భంగా గంట సత్యనారాయణ కు ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ఉద్యోగం వచ్చింది . అదే గ్రామానికి చెందిన చౌదరపల్లి రాజుకు హెల్త్ డిపార్ట్మెంట్ లో హెడ్ నర్స్‌గా ప్రభుత్వ ఉద్యోగం వచ్చింది. మాజీ జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి ఆదివారం వారి ఇరువురిని సత్కారించి అభినందించారు. గతంలో మా గ్రామ యువకుల కోరిక మేరకు మా గ్రామంలో గ్రాంథాలయ ఏర్పాటుకు మీరు అందిం చిన వ్యక్తిగత సహాయం ఎంతగానో ఉపయోగపడిందని అభ్యర్థులు అన్నారు. పోటీ పరీక్షలకు తాము మరల పుస్తకాల కొనుకోకుండా గ్రాంథాలయం ద్వారా మాకు అందుబాటులోకి వచ్చాయని, మాకు లభించిన ఉద్యోగాలలో మీ సహ కారం కూడా ఉన్నందుకు రుణపడి ఉంటామన్నారు. ఇలాంటి సేవలు మరిన్ని చేస్తూ యువకుల పక్షాన ఉండాలని కోరారు. కాగా గుడి వంశీధర్‌రెడ్డి మాట్లాడుతూ .. ఈ ఫలితం తన భాధ్యత పెంచి మరల మరిన్ని మంచి పనులు చేయడానికి సహకారం లభించింది అన్నారు. వారితో పాటు మండల అధ్యక్షులు మార్కెట్ వైస్ ఛైర్మెన్ కొల్లూరి శివకుమార్, జిల్లా నాయకులు బొల్లంపల్లి నాగేందర్ , ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు లోకుంట్ల ప్రవీణ్, మార్కెట్ డైరెక్టర్ నీలం మోహన్, మాజీ ఎంపీపీ బోయిని రాజు, మార్కెట్ మాజీ డైరెక్టర్ బుషిగంపల ఆంజనే యులు, రాజు, దేవరాయ రాజు , బెజ్జం ఆంజనేయులు , మాణిక్యపురం మాజీ సర్పంచ్ చౌదరపల్లి విజయ్ భాస్కర్, విజయ డెయిరీ చైర్మన్ రాగం నారాయణ, నర్రా శరభా రెడ్డి, చాపల రాజు,ద్యాగల రాజు, నర్రా సుదర్శన్ రెడ్డి, నర్రా ప్రతాప్ రెడ్డి, చుక్కా నర్సయ్య, తదితరులు ఉన్నారు.

సంక్షిప్త వార్తలు...

బ్యాంకు మేనేజర్‌పై కేసు నమోదు చేయాలి

సీపీఐ(ఎం) మండల నాయకులు పులి వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-మహబూబాబాద్



దళితుల భూములకు బ్యాంకు రుణాలు ఇవ్వనని నిరాకరించిన బ్యాంక్ మేయర్ పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి విధుల నుంచి తొలగిం చాలని సీపీఐ(ఎం) మండల నాయకులు పులి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు ఆదివారం మహబూబాద్ మండలం జంగిల్కొండ గ్రామంలో పార్టీ గ్రామ కమిటీ సమావేశం ఓర్సు కుమార స్వామి అధ్యక్షతన జరిగింది. పులి వెంక టేశ్వర్లు పాల్గొని ప్రసంగిస్తూ.. గత పది సంవత్సరాలుగా బీఆర్ఎస్ హయాం లో అసైన్మెంట్ కమిటీలే లేవన్నారు. తెలంగాణ ప్రభుత్వ పట్టా పాస్ పుస్తకా లు కలిగిన దళితుల పట్ల చులకన భావం చూపిన మేనేజర్‌పై చర్యలు తీసుకోవాలన్నారు. మహబూబాబాద్ ఎంపీ, ఎమ్మెల్యేలు తక్షణమే స్పందించాలన్నారు. లేదంటే బ్యాంకులను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గోల్కొండ మల్లయ్య, ఉప్పుల మల్లయ్య, సుభద్ర, జయమ్మ, లింగయ్య పూలమ్మ, రాజేష్, బుచ్చమ్మ, గుట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

'ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎస్ఎం హుస్సేన్‌కు కృతజ్ఞతలు'

నవతెలంగాణ- ఇనుగుర్తి

ఇనుగుర్తి గ్రామానికి వైకుంఠరథం అవసరం కోసం దాతలు ముందుకు రావాలని స్థానికులు కోరడంతో స్పందించిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎస్ఎం హుస్సేన్ వైకుంఠరథం అందజేస్తామని హామీ ఇచ్చారు. ఆదివారం వద్దిరాజు నారాయణ మెమోరియల్ పార్కులో సమావేశమై వారు కృతజ్ఞతలు తెలిపారు. రవిచంద్ర తండ్రి నారాయణ జ్ఞాపకార్థం ఒక రథం, ఎస్ఎం హుస్సేన్ తండ్రి బాబా జ్ఞాపకార్థం ఒక రథం ఏర్పాటు చేస్తామని చరవాణి ద్వారా తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో వద్దిరాజు పెద్ద వెంకన్న, పింగిలి శ్రీనివాస్, చిన్నాల కట్టయ్య,బేతమళ్ళ చంద్రయ్య, బొబ్బిలి మహేందర్, గండు నాగన్న, కూటి కంటి మధు,జాటోత్ రామన్నగుజ్జునూరి బాబురావు, నవనందుల శ్రీనివాస్, కొట్టం మహేందర్ రెడ్డి, పరుపాటి రామన్న, పెద్దురి రమేష్, పోలేపల్లి వెంకటేశ్వర్లు, రజినీకాంత్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను క్రమశిక్షణ బాధ్యత పేరెంట్స్‌దే

ప్రిన్సిపాల్ అత్తర్ పాషా



నవతెలంగాణ- మరిపెడ

రోజురోజుకు విద్యార్థులలో క్రమశిక్షణ సన్నగిల్లుతుందని విద్యార్థులను తల్లిదండ్రులు ఓ కంట కనికట్టాలని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ అత్తర్ పాషా అన్నారు. మోడల్ స్కూల్ పాఠశాల ఆవరణలో పేరెంట్స్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన విద్యార్థుల తల్లిదండ్రులకు ఇటీవల కాలంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధానాలపై పిల్లలను చదువుపై ఆసక్తి పెరిగేలా తయారు చేయాలని సూచించారు. పిల్లలు రోజువారీగా వారి విధివిధానాలను తెలుసుకోవాలని కోరారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండేలా వారి తల్లిదండ్రులు నిఘా పెట్టాలని సూచించారు. అనారోగ్యానికి గురై ఇబ్బందులు పడుతున్న విద్యార్థులను పాఠశాలకు పంపించొద్దని, వారిని ఆరోగ్యవంతంగా ఉండేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జానకి రాముడు, ఉపాధ్యాయులు మౌనిత కుమారి, నాగరాజ్ కరుణాకర్, కృష్ణ, ప్రసాద్, సంధ్యారాణి, ఝాన్సీ, శైలజ, నాగార్జున కుసుమ కుమారి, తదితరులు ఉన్నారు.

ఘనంగా కొమురం భీం వర్ధంతి

నవతెలంగాణ-గూడూరు

మండలంలో కేంద్రంలో కొమరం భీం 84వ వర్ధంతి ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగామండల కేంద్రంలోని కొమురం భీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముఖ్యఅతిథిగా హాజరైన తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు ఈసం సుధాకర్ మాట్లాడుతూ ఆదివాసి హక్కుల కోసం అసువులు బాసిన ఆదివాసీల ఆశాజ్యోతి కొమరం భీమ్ అని ఆయన సేవలు కొనియాడారు. ఆదివాసీలకు 5వ షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంతం రూపకల్పన ఆయన పోరాట ఫలితేమనని గుర్తు చేశారు. ఏజెన్సీ ప్రాం తంలో 1/59,1/70 చట్ట ప్రకారం పరిపాలన కొనసాగించాలని డిమాండ్ చేశారు జీవో-3తో పాటు ప్రభుత్వ 29 శాఖలలోని జీవోలను చట్టం చేసి 9వ షెడ్యూలులో చేర్చాలని కోరారు. షెడ్యూల్ ప్రాంతంలోని ఉద్యోగాలలో ఆదివాసీలనే భర్తీ చేయాలని కోరారు. విద్యాశాఖ యూనివర్సిటీలలో గురు కులాలలో పాఠశాలల్లో అత్యధిక సీట్లు కేటాయించాలని విన్నవించారు. హైకోర్టు అడ్వకేట్ వాసం ఆనంద్ మాట్లాడుతూ షెడ్యూల్ ప్రాంతంలోనీ పీసా చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. షెడ్యూల్ ప్రాంతంలో ని భూములకు ప్రత్యేక రక్షణ కల్పించాలని కోరారు. భూమాత రెవెన్యూ పాలసీలో షెడ్యూల్ ప్రాంతానికి ప్రత్యేక కాలం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బోల్లి సారయ్య, పొడుగు కృష్ణమూర్తి, దారం స్వామి, మోకాళ్ళ వెంకన్న, బత్తుల శ్రీనివాస్, ఆదివాసీ ఉద్యోగుల సంఘం దొర పటేల్, కారం లక్ష్మి, ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు సుధాకర్, జనార్ధన్, తుడుందెబ్బ మండల అధ్యక్షుడు కిరణ్ తాటి సునీల్, పాల్గొన్నారు.

కొమరం భీంకు ఘన నివాళులు

కొత్తగూడ : కొమరం భీం 84వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో కొమరం భీం వర్ధంతి వారోత్సవలలో భాగంగా అంబేద్కర్ సెంటర్ నుండి భారీ ర్యాలీ చేపట్టారు. అనంతరం "భీం" విగ్రహం కు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్ మండల అధ్యక్షులు పూనెం సందీప్, ఆదివాసి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు లక్ష్మి నారాయణ, సభ్యులు వట్టం సాయిలు, సుంచ సారయ్య, జె శివకృష్ణ, పి లక్ష్మయ్య, ఎస్ సమ్మయ్య ,యూత్ సభ్యులు కిషన్, రాహుల్, అనిల్ ఉమ్మడి మండలానికి చెందిన ఆదివాసీ ప్రజా సంఘాల నాయకులు, దొర పటేళ్లు, పెసా గ్రామ కమిటీలు, ఆదివాసీ ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుడికి సన్మానం

నవతెలంగాణ- గూడూరు

2024 డీఎస్సీలో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ఉద్యోగం సాధించిన కన్న వెంకటేశ్వర్లను తోటి మిత్ర బృందం ఆదివారం శాలువాతో సత్కరించారు 1989-99లో 10వ తరగతి కలిసి చదువుకున్న మిత్రులు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పేరాల రాము, బత్తుల శ్రీనివాస్,అయినవోలు శ్రీధర్ శర్మ, అబ్బు మహేందర్ రెడ్డి, సమ్మెట స్వామి, బురాన్ పాల్గొన్నారు.

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-బయ్యారం

ఊరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం మండలంలోని కొత్తపేట గ్రామంలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కొత్తపేట గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన మరికంట శేఖర్(41) ట్రాక్టర్ డ్రైవర్. గత మూడు రోజుల నుండి మద్యం తాగుతూ భార్య కొడుకులతో గొడవ పడుతున్నాడు. ఇంట్లో ఎవరు లేని సమయం చూసి మనస్థాపం చెంది తన ఇంటి రేకులకు ఉన్న సెంట్రింగ్ కర్రకు బెడ్ షీట్‌తో ఉరి వేసుకున్నాడు. ఆయన కొడుకు ఇంటికి వచ్చి చూసేసరికి వేలాడుతుండడం గమనించి అరుపులు కేకలు వేశాడు. దీంతో చుట్టుపక్కల వారు వచ్చి శేఖర్‌నరు కిందకి దింపగా అప్పటికే మృతిచెందాడు. మృతుని భార్య రమణ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మూడు రోజులుగా మిషన్ భగీరథ నీరు బంద్

నీటి కోసం అవస్థలు పడుతున్న గ్రామస్తులు

నవతెలంగాణ -మరిపెడ



మరిపెడ మండలం వీరారం గ్రామానికి మూడు రోజులుగా మిషన్ భగీరథ నీరు సరఫరా కాకపోవడంతో గ్రామస్తులు అవస్థలు పడుతున్నా రు. అవెన్యూ ప్లాంటేషన్ కోసం ఫారెస్ట్ అధికారులు గ్రామ ప్రధాన రహ దారికి ఇరువైపులా గుంతలతో తొవ్విస్తున్నారు. జేసీబీ ద్వారా ఇష్టానుసారంగా గుంతలు తీస్తుండడంతో మిషన్ భగీరథ పై పులైను ధ్వంసం అవుతుంది. దీంతో నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. జూన్, జూలై లో నాటాల్సిన మొక్కలను అక్టోబంలో నాటుతుండడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. మిషన్ భగీరథ అధికారుల స మక్షంలో పైప్‌లైన్ గుర్తించి జాగ్రత్తగా గుంతలతోవాల్సింది. కానీ, ఇష్టానుసారంగా జేసీబీ ద్వారా గుంతలు తవ్వుతుం డడంతో పైపు లైన్ ధ్వంసమై వీరారం, తుమ్మల చెరువు తండా తదితర గ్రామాలకు నేటి సరఫరా కావడంలేదని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. అధికారులు స్పందించి మిషన్ భగీరథ నీటీ సరఫరా అంతరాయం లేకుండా అయ్యేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

పేదలను దోచి పెద్దలకు పెడుతున్న బీజేపీ ప్రభుత్వంపై పోరాడాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్

నవతెలంగాణ-గార్ల





రెక్కాడితే కానీ డొక్కాడని పేదలకు అవసరమైన సంక్షేమ పథకాలు అమలు చేయకుండా పేదలను దోచి పెద్దలకు పంచిపెడుతున్న బీజేపీ ప్రభుత్వం పై సీపీఐ(ఎం) శ్రేణులు పోరాటాలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. మండలంలోని పినిరెడ్డిగూడెం గ్రామంలో ఆదివారం సీతారాం ఏచూరినగర్‌లో వంగూరి ముత్తయ్య, వంగూరి మదార్ ప్రాంగణంలో కె.బాల, జి.సీతారాం అధ్యక్షతన జరిగిన సీపీఐ(ఎం) శాఖ 10వ మహాసభలో శ్రీనివాస్ మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక కార్మికులకు, పేదలు, అణగారిన వర్గాలకు ఒరిగిందేమీ లేదని విమర్శించారు. అభ్యుదయ వాదులు, రచయితలు, ప్రశ్నించే వారి పట్ల దాడులు చేపిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. పెంచిన నిత్యవసర వస్తువులు, కూరగాయల ధరలు తగ్గించడంలో విఫలమయ్యారని ఆరోపించారు. రాష్ట్రంలో పదేండ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ చేసింది ఏమి లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాల అమలులో నిర్లక్ష్యం వీడాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అవకాశవాదంతో ఏర్పాటు చేస్తున్న ఇందిరమ్మ కమిటీలతోనే అన్యాయం జరిగే అవకాశం ఉందన్నారు. అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని ఇందిరమ్మ కమిటీలు డిమాండ్ చేశారు. ముందుగా గ్రామంలో ఎర్రజెండాను సీనియర్ నాయకులు వంగూరి వెంకటేశ్వర్లు ఎగురవేశారు. ఉత్సాహభరితంగా జరిగిన ఈ మహాసభలో మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, సీనియర్ నాయకులు కందునూరి ఈశ్వర్ లింగం, దాసరి వెంకటయ్య, అలవాల సత్యవతి, మల్లెల నాగమణి, ఇమ్మడి గోవింద్, సిహెచ్. మౌనిక, సీఐటీయూ నాయకులు సిహెచ్ కొండల్ రావు, ఎస్ నాగరాజు, మాజీ ఎంపిటీసి వి పద్మ, సభ్యులు వి వీరభద్రం, వి కొండయ్య, వి శ్రీనివాస్, బి నరేష్, బి ఝాన్సీ, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

'బెదిరింపులకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి'



నవతెలంగాణ-గూడూరు

గూడూరు గ్రామపంచాయతీలో శాంతియుతంగా స్నేహభావంతో నివసిస్తున్న గిరిజనులు, గిరిజనేతరుల మధ్య గొడవలు సృష్టించేందుకు కొందరు బెదిరింపులకు పాల్పడుతున్నారని, తమను మానసికంగా వేధిస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని గూడూరు గ్రామ ముఖ్య నాయకులు కోరారు. ఈమేరకు ఆదివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సీఐ బాబురావు, ఎస్సై గిరిధర్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. అనంతరం మండల కేంద్రంలోని గిరిజనేతరులు, గిరిజనుల ఆధ్వర్యంలో స్థానిక మహేశ్వర గార్డెన్స్‌లో సమావేశం ఏర్పాటు చేసి వారు మాట్లాడారు. మండల కేంద్రంలో తాము నిర్మించుకున్న గృహాలపై గ్రామ పంచాయతీ కార్యదర్శి ద్వారా నోటీసు ఇవ్వడంపై చర్చించారు. గతంలో తాలుకగా ఉన్న గూ డూరు మండలాన్ని కొన్ని గ్రామాలతో కలిపి ఏజెన్సీ మండలంగా నిర్ణయించారని అన్నారు. ప్రస్తుతం గూడూరు ఏజెన్సీ గ్రామంగా ఉండడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గిరిజనేతరులు ఆవేదన వ్యక్తం చేశారు. గూడూరు గ్రామాన్ని ఏజెన్సీ గ్రామం నుండి తొలగించి రెవెన్యూ గ్రామంగా గానీ, రెవెన్యూ మండలంగా గాని ఏర్పాటు చేసేందుకు ఒక కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ కన్వీనర్‌గా కత్తి స్వామి, కో కన్వీనర్‌లుగా మరి కొంతమందిని ఎన్నుకున్నారు. వచ్చే ఆదివారం మొత్తం గ్రామ ప్రజలను ఏకం చేసి సభను ఏర్పాటు చేసి శాంతి యుతంగా తమ డిమాండ్లను సాధించుకుంటామని చెప్పారు.

విద్యుత్ కార్మిక సమస్యల పరిష్కారానికి కృషి

టీఎస్ఈఈ- 327 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీధర్

నవతెలంగాణ-తొర్రూరు

విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తామని ఐఎన్‌టియుసి టిఎస్ ఈఈ-327 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇనుగాల శ్రీధర్ అన్నారు. ఆదివారం డివిజన్ కేంద్రంలోని రేగురి నర్సయ్య ఫంక్షన్ హాల్‌లో యూనియన్ తొర్రూర్ డివిజన్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సంఘం డివిజన్ అధ్యక్షుడు ఎస్కే పాషా అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా శ్రీధర్ పాల్గొని మాట్లాడారు. విద్యుత్ కార్మికులకు అండగా ఐఎన్టీయూసీ ఉంటుందని అన్నారు. ఎన్పీడీసీఎల్ పరిధిలో అన్‌మ్యాన్డ్ వర్కర్లకు జరిగిన అన్యాయాన్ని సిఎండీ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. వారికి నైపుణ్యం ఆధారంగా వేతనాలు మంజూరు చేయించడంలో సంఘం పాత్ర ఎనలేనిదన్నారు. ఆర్టిజన్ కార్మికుల సమస్యల పరిష్కారానికి సంస్థ ఉన్నత అధికారులతో మట్లాడి పరిష్కరిస్తామన్నారు. అనంతరం టిఆర్‌వికేఎస్ యూనియన్‌కు చెందిన 40 మంది రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీధర్ సమక్షంలో ఐఎన్టియుసి యూనియన్‌లో చేరినట్లు ప్రకటించి వారికి సభ్యత్వాలు అందజేశారు. అనంతరం పాలకేంద్రం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు నీలం ఐలేస్, సంఘం రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ ధరావత్ సికిందర్,కంపెనీ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, కంపెనీ వర్కింగ్ ప్రెసిడెంట్ తులసి, వరంగల్ జిల్లా కార్యదర్శి బుచ్చయ్య గౌడ్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పడాల శ్రీనివాస్, పాము వెంకటేశ్వర్లు, తొర్రూరు డివిజన్ కార్యదర్శి వీరసోములు. నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ- ఇనుగుర్తి

మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలలో 1981-82లో పదో తరగతి చదివిన పూర్వవిద్యార్థులు ఆదివారం తాము చదువుకున్న పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా ఒకచోట చేరి గత అనుభవాలు నెమరు వేసుకున్నారు. 43 సంవత్సరాల తర్వాత కలుసుకున్న వారంతా ఒకరికొకరు పలకరించుకొని వారి జీవన స్థితిగతులు పంచుకుని రోజంతా ఆనందంగా గడిపారు. అనంతరం ఆనాటి ఉపాధ్యాయులను పూర్వవిద్యార్థులు సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో వద్దిరాజు దేవేందర్, కె రామ్ చంద్ర రెడ్డి, ఆర్, ఉ పేంద్రరెడ్డి, వి లక్ష్మణచారి, పి సోమ నరసయ్య, పి సత్తయ్య, అంతర్జాతీయ బ్యాడ్మింటన్, అంపైర్ కొమ్ము రాజేందర్, పిఈటి ప్రణయ్, వద్దిరాజు మోహన్ రావు, దార్ల రామ్మూర్తి, గంజి తిరుపతిరెడ్డి, సోమయ్య, వెంకటేశ్వర్లు, సాయిలు, అమ త, శ్రీరాములు, సరళ, అహల్య తదితరులు పాల్గొన్నారు.



రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

నవతెలంగాణ- ఇనుగుర్తి

కాంగ్రెస్ ప్రభుత్వం చేతకాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి రైతుబంధు ఇవ్వకుండా రైతులను మోసం చేస్తుందని పీఏసీఎస్ డైరెక్టర్ దీకొండ వెంకన్న, పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్ రెడ్డి ఆరోపించారు. ఆదివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ..రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మోసం చేస్తుందని రేవంత్ రెడ్డి ఖరీఫ్‌లో రైతు భరోసా ఇవ్వకుండా యాసంగిలో ఇస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు చెప్పడం మోసం చేయడమేనని అన్నారు. వృద్ధులకు పింఛన్ కళ్యాణలక్ష్మికి తులం బంగారం హామీలు అమలు ఊసే లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే రైతు భరోసా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. టౌన్ అధ్యక్షుడు బేతమల్ల చంద్రయ్య, కార్యదర్శి గండు నాగన్న, మద్దెల సుధాకర్, గడ్డం యాకమూర్తి, మింగిలి శ్రీనివాస్, హరిచంద్ నాయక్, మామిడి శోభన్, గుండ్రపల్లి దేవేందర్, రవి, శ్రీధర్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలు నెరవేర్చాలని బీఆర్ఎస్ ధర్నా

నవతెలంగాణ-గూడూరు



రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందని, తక్షణ మే ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ మండల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ధర్నా నిర్వహించారు. రైతుబంధు వెంటనే వే యాలని డిమాండ్ చేశారు. సుమారు గంటపాటు చేసిన ధర్నా తో నేషనల్ హైవే 365 రోడ్డుపై రాకపోకలు నిలిచిపోయాయి. ఎస్సై గిరిధర్ రెడ్డి అక్కడకు చేరుకొని బీఆర్ఎస్ నాయకులతో మాట్లాడి ధర్నా విరమింప చేశారు. పార్టీ ము ఖ్య నాయకులు, మండల ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్,వైసీపీ ఆరవీరన్న, నాయకులు మాజీ ఎంపీటీసీ, బోడ కిషన్, జలగం సంపత్, వాంకుడోత్ కటార్ సింగ్, చిదురు వెంకన్న, ఎల్లయ్య, నరసింహనాయక్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో

నవతెలంగాణ-బయ్యారం



ఆరు గ్యారంటీలు ఇస్తామని మాయమాటలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, కానీ అమలులో విఫలమైందని నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో ధర్నా చేపట్టారు. రైతు లకు రైతు భరోసె పై కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని రాస్తారోకో నిర్వ హించారు. మండల అధ్యక్షుడు తాత గణేష్ పాల్గొని మాట్లాడుతూ..కేసిఆర్ ప్రభుత్వ హయాలంలో ఎన్ని ఇబ్బందులు ఉన్నా రైతులకు రైతు బంధు అమలు చేశామని తెలిపారు. పెట్టుబడి కోసం రైతులకు సహాయం ఎందుకు చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు అమలు చేయకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని అన్నారు. నాయకులు ఐలయ్య, మురళీక ష?, గంగుల సత్యనారాయణ, ఇర్ప రాజేష్, శ్రీకాంత్, శ్రీనివాస్, ఉదయ్, శ్రీనివాస్, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

కొత్తగూడ మండలకేంద్రంలో..

నవతెలంగాణ-కొత్తగూడ



మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో బీఆర్ఎస్ శ్రేణులు రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొమ్మన బోయిన వేణు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రజలను మభ్యపెడుతూ అమలుకాని హామీలను ఇచ్చి గద్దెనెక్కి అమలు చేయట్లేదని అన్నారు. రైతు భరోసాను ఎకరానికి రూ.10000 నుండి రూ.15వేల వరకు పెంచుతూ అమలు కాని హామీలు ఇచ్చి నేడు విస్మరించిందన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతు భరోసా ఇప్పట్లో లేనట్లే అని చెప్పడం మోసం చేయడమేనని అన్నారు. ఎకరానికి రూ.15 వేలు రైతు భరోసా అందించే వరకు పోరాడుతామని హెచ్చరించారు. మండల అధికార ప్రతినిధి నెహ్రూ నాయక్, మాజీ ఎంపీపీ దారం స్వామి, మాజీ ఎంపీటీసీ మోకాళ్ళ సంతోషరాణి వెంకటేష్, స్వప్న లింగన్న, మాజీ సర్పంచ్ భూపతి తిరుపతి, వీరన్న, రజితరమేష్, సమ్మయ్య రవి, మండల నాయకులు రామన్న, గట్టయ్య, గుంజేడు ముసలమ్మా ట్రస్ట్ బోర్డు మాజీ చెర్మన్ వాసం వెంకన్న, గ్రామ పార్టీ అధ్యక్షులు రవి, తదితరులు పాల్గొన్నారు.

అన్ని పార్టీలకు అవకాశం ఇవ్వాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అలవాల వీరయ్య



నవతెలంగాణ -మరిపెడ

ఇందిరమ్మ ఇండ్ల కమిటీల్లో అన్ని పార్టీలకు అవకాశం ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య అన్నారు. ఆదివారం మండలంలోని అబ్బాయి పాలెంలో గ్రామశాఖ మహాసభ జిన్నా లచ్చయ్య అధ్యక్షతన జరిగింది. ముందుగా పార్టీ సీనియర్ నాయకులు జినక ఎర్ర వెంకన్న ఎర్రజెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ... అనేక వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్, బీజేపీ విధానాలనే అనుసరిస్తుందని విమర్శించారు. ఇచ్చిన హామీలను విస్మరిస్తే ప్రజా పోరాటాలు తప్పవని అన్నారు. డిసెంబర్ 8 నాటికి కాంగ్రెస్ గెలిచి సంవత్సరం పూర్తవుతుందని, నెల రోజుల్లోనే పేదలందరికీ ఇల్లు ఇందిరమ్మ ఇండ్లుఇస్తామని హామీ ఇచ్చినట్టు చెప్పారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం ఇచ్చినప్పటికీ ఎన్ని ఊర్లకు ఆర్టీసీ బస్సులు ఉన్నాయో ప్రభుత్వం చెప్పాలని ప్రశ్నించారు. ఉన్న బస్సులను కోత విధించారాన్నారు. ప్రతి మహిళకు నెలకు రూ. 2500 చెల్లిస్తామని ప్రకటించినా నేటికీ ఆచరణకు నోచుకోలేదని ఆరోపించారు. వ్యవసాయ కూలీలు అందరికి సంవత్సరానికి రూ.12,000 అకౌంట్లో చెల్లిస్తామన్న హామీ అమలు చేయలేదన్నారు. రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో చేయలేదన్నారు. కౌలు రైతుల గురించి ప్రభుత్వం మాట్లాడటం లేదని చెప్పారను. ఇందిరమ్మ కమిటీ కు అధికారులను నియమించిందని, ఆ కమిటీలలో అన్ని రాజకీయ పార్టీలకు ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే రాబోయే కాలంలో ప్రజా పోరాటాలతోనే ప్రభుత్వ మెడలు వంచుతామని హెచ్చరించారు. రాబోయే మూడు సంవత్సరాలలో సమస్యల పరిష్కారం కోసం ఐక్య పోరాటాలు చేయాలని అన్నారు. ఈ మహాసభలో మండల కార్యదర్శి దుండి వీరన్న, నాయకులు నందిపాటి వెంకన్న, బాణాల రాజయ్య, మరిపెడ పట్టణ కార్యదర్శి దొంతు సోమన్న, మండల నాయకులు తాటికొండ అనంతచారి,కొండ ఉప్పలయ్య, జిన్న మాధవి, నందిపాటి ఉప్పలమ్మ, ఎర్ర వెంకన్న, కెవిపిఎస్ నాయకులు బాణాల ఎల్లయ్య, గంగుల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

శాఖకార్యదర్శిగా కొండా ఉప్పలయ్య



సీపీఐ(ఎం) మరిపెడ మండలం అబ్బాయి పాలెం గ్రామ 9వ మహాసభలో నూతన కార్యదర్శిగా కొండ ఉప్పలయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మరో 10 మంది సభ్యులతో కమిటీ ఎన్నుకున్నారు. తనకు అవకాశం కల్పించిన జిల్లా, మండల నాయకులకు కొండ ఉప్పలయ్య కృతజ్ఞతలు తెలిపారు.

అధికారుల నిర్లక్ష్యం వల్లే... వరద బాధితులకు నష్టపరిహారం అందట్లేదు

సీపీఐ(ఎం) కురవి గ్రామ కార్యదర్శి కట్ల కృష్ణయ్య

నవతెలంగాణ - కురవి

అధికారుల నిర్లక్ష్యం వల్లే వరద బాధితులకు నష్టపరిహారం అందట్లేదని సీపీఐ(ఎం) కురవి గ్రామ కార్యదర్శి కట్ల కృష్ణయ్య ఆరోపించారు. ఆదివారం విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడారు. గ్రామంలో భారీ వర్షాలకు తీవ్రంగా నష్టపోయారు రైతులు, వ్యాపారులు, పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. భారీ వర్షాలకు మేకలు, గొర్లు, కార్లు, బైక్ లు, కోళ్ల, వంతెనలు రోడ్లు తెగిపోయాయని, ఇల్లు మొత్తం మునిగిపోయి నిత్యవసర సరుకు తడిచిపోయాయని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహబూబాబాద్ జిల్లాను సందర్శించి నెల రోజులు గడుస్తున్నా అధికారులు నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్నారని అన్నారు. నష్టంను క్షేత్రస్థాయిలో పరిశీలించకుండా పేర్లు నమోదు చేయకుండా నిర్లక్ష్యం వహించారని తెలిపారు. తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి గ్రామాలలో క్షేత్రస్థాయిలో సందర్శించి వరద బాధితులకు నష్ట పరిహారం చెల్లించకుంటే కలెక్టరేట్ ముట్టడిస్తామని హెచ్చరించారు.



ఫెన్సింగ్ ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి : బాధిత రైతు

నవతెలంగాణ- మరిపెడ

పామాయిల్ తోట ఫెన్సినంగ్‌ను ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మండలంలోని బీచ్‌రాజుపల్లి గ్రామ పంచాయతీ పరిధి జర్పుల తండాకు చెందిన బాధిత రైతు గిరిజన రైతు జర్పుల కేవుల విజ్ఞప్తి చేశారు. ఆదివారం బాధిత రైతు తన పామాయిల్ తోటలో ధ్వంసం చేసి ఫెన్సింగ్ వద్ద ఆందోళన వ్యక్తం చేశాడు. అనంతరం రైతు మాట్లాడుతూ జర్పులతండ శివారులో తనకున్న ఎకరం వ్యవసాయ క్షేత్రంలో గతేడాది పామాయిల్ మొక్కలు నాటి ఫెన్సింగ్ ఏర్పాటు చేయించినట్లు తెలిపారు. తోటకు సమీపంలో భూమి ఉన్న ఇదే తండాకు చెందిన ఓ వ్యక్తి దారిలేదంటూ గత నెల 16న ఫెన్సింగ్‌ను ధ్వంసం చేశాడని ఆరోపించారు. అదే రోజు మరిపెడ పోలీస్టేషన్‌లో సదరు వ్యక్తిపై ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని శనివారం మరో సారి 30 ఫిన్సింగ్ స్తంబాలను నేటమట్టం చేశాడని బోరున విలపించాడు. ఫెన్సింగ్ ను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని వేడుకున్నాడు.

'జ్యోతి' రైతు క్షేత్ర ప్రదర్శన

నవతెలంగాణ-కొత్తగూడ



మండలం లోని లక్ష్మీపురం గ్రామంలో ఇండస్ వ్యాలీ సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ హైబ్రిడ్ వరి రకం జ్యోతి రైతు క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. పలు గ్రామాలైన దుర్గారాం, లక్ష్మీపురం, గుండ్రపల్లి లడాయి గడ్డ, మైలారం. గ్రామాల నుండి దాదాపు 450 మందికి పైగా రైతులు జ్యోతి వరి వంగడం ప్రదర్శనలో పాల్గొని వీక్షించారు. జ్యోతి వరి రకం సాగు చేసిన రైతు మట్టపల్లి రాజు మాట్లాడుతూ ఇండస్ వ్యాలీ సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ వరి రకం జ్యోతి సీడ్స్ అన్ని రకాల తెగుళ్లను తట్టుకొని దిగుబడినిస్తుందని తెలిపారు. సుమారు ఎకరానికి 45 బస్తాలు దిగుబడి వస్తుందని తెలిపారు. జ్యోతి వరి రకంను చూసిన రైతులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇండస్ వ్యాలీ సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ప్రతినిధి అల్లంనేని వాసు, ఓం శ్రీ ముసలమ్మ ఫర్టిలైజర్ అండ్ పెస్టిసైడ్స్ .సీడ్స్ డిస్ట్రిబ్యూటర్ జంగాల వినయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
6
వరంగల్-ములుగు
సోమవారం అక్టోబర్ 21, 2024

'బాదం ప్రవీణ్‌కు ఘన సన్మానం'

నవతెలంగాణ-ములుగు

ధర్మజాగరణ సమితి ఆధ్వర్యంలో ఆదివారం రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్‌కు ఘన సన్మానం చేశారు. ఆత్మకూర్ మండలం గూడెపాడ్‌లోని ఎన్ఎస్ఆర్ హోటల్‌లో ఆదివారం ములుగు జిల్లా ధర్మజాగరణ సమితి అధ్యక్షులు గంద్రకోట కుమార్‌యాదవ్ ఆధ్వర్యంలో సభ్యులు ఇటీవల నూతనంగా ఎన్నికైన రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్ ను ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా బాదం ప్రవీణ్ మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమించే ధర్మజాగరణ సమితి అధ్యక్షులు కుమార్ తో పాటు సభ్యులు సన్మానం చేయటం సంతోషంగా ఉందని అన్నారు. తనపై నమ్మకం తో జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా అవకాశం కల్పించిన నాతోటి రైస్ మిల్లర్స్ కి సైతం ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో ధర్మ జాగరణ సమితి సభ్యులు డాక్టర్ సుతారి సతీష్ కుమార్ వాంకుడోత్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



రైతుల జీవితాలతో ఆడుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్
- అమరుల స్థూపం వద్ద రైతులతో కలిసి నిరసన

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఎన్నికల సమయంలో రైతులకు అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక వాటిని అమలు పరచకుండా రైతుల జీవితాలతో ఆడుకుంటుందని వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. రైతు భరోసపై కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసానికి నిరసనగా ఆదివారం ఖిలా వరంగల్ అమరుల స్థూపం వద్ద మాజీ ఎమ్మెల్యే నరేందర్ రైతులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇస్తానన్న రైతు రుణమాఫీ, మద్దతు ధర, రైతు బీమా సకాలంలో ఎరువులు ఇవ్వకుండా మోసం చేసిందన్నారు. కెసిఆర్ యాసంగి రాగానే రూ.10వేలు ఇచ్చి రైతులను ఆదుకునేవారన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో సుమారు 1500 మంది రైతులు ఉన్నారని మంత్రి కొండా సురేఖకు రైతుల గోడు కనిపించడం లేదు గాని సినిమా ఇండస్ట్రీ గురించి మాట్లాడుతుందన్నారు. ఇప్పటికైనా నియోజకవర్గ పరిధిలోని రైతులను ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో 34వ డివిజన్ కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రమేష్ బాబు నాయకులు హరి రమాదేవి, కుందారపు రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

నర్సంపేట : రైతు భరోసా ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసగించిందని బీఆర్ఎస్ జిల్లా నాయకులు నల్లా మనోహర్‌రెడ్డి, పట్టణాధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్, మండలాధ్యక్షులు నామాల సత్యనారాయణ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా హామీని అమలు చేయడం లేదని ఆదివారం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లోని తెలంగాణ తల్లి విగ్రహం ఎదుట, మండలంలోని నర్సంపేట-వరంగల్ ప్రధాన రహదారిపై మహేశ్వరంలో నిరసన, రాస్తారోకో, దిష్టి బొమ్మలను దహనం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల్లో కాంగ్రెస్ రైతు భరోసా రూ.15వేలు ఇస్తామని హామీనిచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. ఇప్పటి వరకు రైతు భరోసా అమలు చేయకుండా జాప్యం చేస్తూ వచ్చిందన్నారు.కార్యక్రమంలో బీఆర్‌టీయు జిల్లా అధ్యక్షులు గోనె యువరాజు, బీఆర్ఎస్ పట్టణ క్యాదర్శి వేణుముద్దల శ్రీధర్ రెడ్డి, పెండ్యాల యాదగిరి, కౌన్సిలర్‌లు నాగిశెట్టి పద్మ ప్రసాద్, గందె రజిత చంద్రమౌళి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పెరుమండ్ల ప్రభాకర్ రెడ్డి, పెండెం వెంకటేశ్వర్లు, గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ పుట్టపాక కుమారస్వామి, మేడిద శ్రీనివాస్, రాయరాకుల సారంగం, తోట సుదర్శన్, కొల్లూరి లక్ష్మీనారాయణ, మంద ప్రసాద్, పుల్లూరి స్వామి, చుక్క అనిల్, సాంబయ్య పాల్గొన్నారు.

రూరల్ మండలంలో..

మండలంలోని మహేశ్వరంలో నర్సంపేట-వరంగల్ ప్రధాన రహదారిపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో చేపట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి ఈర్ల నర్సింహారాములు, క్లస్టర్ ఇన్‌చార్జిలు మోతె పద్మనాభ రెడ్డి, త్లాపెల్లి రాంప్రసాద్, కట్ల సుదర్శన్ రెడ్డి, కోమండ్ల గోపాల్ రెడ్డి, మోటూరి రవి, అల్లి రవి, మంచిక రాజు, మాజీ ఎంపీటీసీ, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

పర్వతగిరి : కాంగ్రెస్ ప్రభుత్వం మోస పూరితమైన హామీలు ఇచ్చి రైతులను



దగా చేస్తున్నదని వర్ధన్నపేట మండల కేంద్రంలో ఆదివారం (అంబేద్కర్ సెంటర్లో) రాస్తారోకో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తూళ్ల కుమారస్వామి, మాజీ జెడ్పిటిసి మార్గం బిక్షపతి,మాజీ ఆత్మ చైర్మన్ గుజ్జ గోపాల్ రావు,మాజీ మార్కెట్ చైర్మన్ గుజ్జా సంపత్‌రెడ్డి, కౌన్సిలర్ తోటకూర రాజమణి,పట్టణ ప్రధాన కార్యదర్శి కొండేటి శ్రీను,మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతులను దగా చేస్తున్న ప్రభుత్వం

రాష్ట్ర ప్రభుత్వం అబద్ధాలు,మోసాల తో రైతులను దగా చేస్తున్నదని బీఆర్ ఎస్ మండల అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు అన్నారు.పర్వతగిరి మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో జిల్లా,మండల, బీఆర్ఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు మాట్లాడారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ ఏం మనోజ్ కుమార్, మాజీ మార్కెట్ డైరెక్టర్ బోయినపల్లి యుగంధర్ రావు, రైతుబంధు జిల్లా సభ్యులు చింతపట్ల సోమేశ్వరరావు, మాజీ రైతుబంధు అధ్యక్షులు చిన్నపాక శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీలు మాడుగుల రాజు, కర్మిల్ల మోహన్‌రావు, మాజీ సర్పంచులు పాల్గొన్నారు.

నెక్కొండ : రుణమాఫీ రైతుబరోసా పేరిట రైతులను మోసం, దగా చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం గద్ద దించేలా రైతులకు ఉద్యమించాలంటూ బీఆర్ఎస్ నేతలు ధర్నా చేపట్టారు. నెక్కొండలోని అంబేద్కర్ సెంటర్లో ఆదివారం బీఆర్ఎస్ నేతలు రైతులతో కలిసి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సొసైటి చైర్మన్ మారం రాము, బిఆరెస్ మండల అధ్యక్షులు సంఘని సూరయ్య, న్యాయవాది రమేష్ యాదవ్, నేతలు మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జాటోత్ రమేష్ నాయక్, మాజీ జెడ్పిటిసి లావుడ్యా సరోజన హరి కిషన్, మాజీ సొసైటీ చైర్మన్ రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ అనంతలక్ష్మి రవి, పూర్ణ, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్, వీరభద్రయ్య, శివకుమార్, శ్రావణ్, శ్రీనాథ్, రాజు, సాంబయ్య భద్రయ్య, రవి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఖానాపురం : రైతు భరోసా వెంటనే అమలు చేసి పెట్టుబడి సహాయం కింద రైతుల ఖాతాలలో నగదు వేయాలని మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాశరావు, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట రామ నరసయ్య అన్నారు. ఈ సందర్భంగా వారు ఆదివారం బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పిలుపుమేరకు రైతు భరోసాను వెంటనే అమలు చేయాలని స్థానిక ప్రజా ప్రతినిధులతో పాటు రైతులతో కలిసి రాస్తారకో నిర్వహించి ధర్నా చేపట్టి సీఎం రేవంత్ ఒడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్, మాజీ సర్పంచులు కాస ప్రవీణ్ కుమార్, భూసబోయిన రమా అశోక్, పద్మావతి వెంకన్న , గూగులోతు సుమన్, జాటోత్ అశోక్, మాజీ ఎంపీటీసీలు షేక్ సుభాన్ బి మౌలానా, బోడ పూలు నాయక్ ,మర్రి రామస్వామి కవిత ,షేక్ మస్తాన్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ దేవినేని వేణు కష్ణ, పాల్గొన్నారు.

నల్లబెల్లి : రైతు భరోసాపై తెలంగాణ రైతులను చేతగానితనంతో కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు. కెసిఆర్ పాలనలోనే రైతులనే రాజులుగా చేసి ప్రతి పంటకు రైతు బంధు అందించారని నల్లబెల్లి బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బానోతు సారంగపాణి అన్నారు. మండల కేంద్రంలోని జాతీయ రహదారి క్రాస్ రోడ్డుపై టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ధర్నా, నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ మురళీధర్ రావు, మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్, బూడుగుల ప్రవీణ్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ పాలెపు రాజేశ్వరరావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి కోటిలింగాచారి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ తక్కెళ్లపల్లి మోహన్‌రావు, క్లస్టర్ ఇన్చార్జిలు శివాజీ, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చెన్నారావుపేట : రైతుల ఖాతాలో రైతు భరోసా నిధులను జమ చేయాలని మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు.మండల కేంద్రంలో ఆదివారం పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల నాయకులు మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడుతున్న రైతన్నకు నేటికీ రైతు భరోసా ఇవ్వకపోవడం అత్యంత దుర్మార్గమన్నారు. రైతు భరోసా విధి విధానాలతో రైతుబంధు పథకాన్ని శాశ్వతంగా ఎగనామం చేసే కుట్రలు చేస్తుందని విమర్శించారు. కార్యక్రమంలో చెన్నారావుపేట మండల నాయకులు, మాజీ జెడ్పిటిసిలు, సొసైటీ చైర్మన్, మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, రైతులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గోవిందరావుపేట : మండల కేంద్రంలో బీ ఆర్ఎ స్ మండల పార్టీ అధ్యక్షుడు లాకావతు నరసింహనాయక్ ఆధ్వర్యంలో ఆదివారం నిరసన, రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ సూడి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో మాజి ఎంపీటీసీలు ఆలూరు శ్రీనివాసరావు, వెలిశాల సరూప, రామచంద్రనాయక్, లకావత్ చందులాల్, మాజీ సర్పంచ్ భూక్య దేవా నాయక్, భూరెడ్డి మధు, చల్వాయి గ్రామ శాఖ అధ్యక్షులు నాం పూర్ణచందర్, బైకని ఓదెలు, రేండ్ల శీను, బొల్లం ప్రసాద్, కొండా రమేష్, కొంపల్లి కష్టారెడ్డి, సామ రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మంగపేట : రైతులకు ఇచ్చిన హామీలను విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ ఆదివారం మండల కేంద్రంలోని గంపోనిగూడెం క్రాస్ వద్ద బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఏటూరు నాగారం బూర్గంపాడు ప్రధాన రహదారిపై బైఠాయించి రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల శాక అధ్యక్షుడు కుడుముల లక్ష్మీ నారాయణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ నాయకులు తోట రమేష్ గుండేటి రాజు యాదవ్ తాటి కష్ణ నూతలకంటి ముకుందం చిలకమర్రి రాజేందర్ చిట్టిమల్ల సమ్మయ్య సోషల్ మీడియా ఇన్చార్జి గుడివాడ శ్రీహరి గాదె శ్రీనివాస్ చారి భట్టో కాటూరి సుగుణ తుక్కని శ్రీనివాస్ నూనె లింగయ్య యగ్గడి అర్జున్ సుంకోజు ప్రశాంత్ బాలకష్ణ పాల్గొన్నారు.

జీవో నెంబర్ 29ను రద్దు చేయాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కమటి సభ్యులు సోడి అశోక్

నవతెలంగాణ- ములుగు

ములుగు మండలం జాకారంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆదివారం ములుగు జిల్లా జాకారం వద్ద జీవో నెంబర్ 29 రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం జిల్లా కమిటీ సభ్యులు సోడి అశోక్ మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వచ్చినప్పుడు నుండి ఇంతవరకు గ్రూప్ వన్ ఎగ్జామ్ నిర్వహించకపోవడం సిగ్గుచేటని 2022లో ఇచ్చిన నోటిఫికేషన్ రెండు సార్లు క్యాన్సల్ అవ్వడం నిరుద్యోగుల పట్ల ప్రభుత్వం నిబద్ధత ఏంటో అర్థం పడుతుందని విమర్శించారు. ఓవైపు ఏళ్ల తరబడి లైబ్రరీలో రేయింబవళ్లు కష్టపడుతూ ప్రభుత్వ ఉద్యోగమే లక్ష్యంగా పెట్టుకొని చదువుతున్న యువత నిరుద్యోగులు కోట్ల ఆశలతో కోరి కోరి తెచ్చుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం వాళ్లందరినోల్లలో జీవో నెంబర్ 29తో మట్టి కొట్టిందని అన్నారు. అలాగే జీవో 29 రద్దు చేయాలని హైదరాబాద్ అశోక్ నగర్‌లో నిరుద్యోగుల ప్రదర్శన ర్యాలీపై విచక్షణ రహితంగా పోలీసుల లాఠీచార్జ్ చేయడం అమానుష చర్య అన్నారు. ఈ కార్యక్రమంలో వసంత్, మనోజ్, ఉదయ్, ప్రవీణ్,లక్ష్మన్, తది తరులు పాల్గొన్నారు.

దళితులను విభజించాలని చూడడం అనైతికం

నవతెలంగాణ-రాయపర్తి

మనవాదులు 341 ఆర్టికల్ ను విచ్ఛిన్నం చేసి దళితులను విభజించి పాలించాలని చూడడం అనైతికం అని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు బొల్లం రామ్ కుమార్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని మాల మహానాడు మండల అధ్యక్షుడు ఉబ్బని సింహాద్రి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొని మాలల మహా పాదయాత్ర కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాలలు చరిత్రక యోధులుగా, రాజ్యాలను పరిపాలించిన రాజులుగా ఉన్నారు తప్ప ఎప్పుడు దిగజారుడు వ్యవహారం చేయలేదని వ్యాఖ్యానించారు. రాజ్యాంగ విరుద్ధమైన ఎస్సీ వర్గీకరణ ప్రయత్నాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మానుకోవాలని హెచ్చరించారు. అక్టోబర్ 25న మొదటి విడతగా మాలల పాదయాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా యూత్ అధ్యక్షుడు ఉసిల్ల ఉదయ్ కుమార్, ఉమ్మడి వరంగల్ జిల్లా ఉద్యోగ సంఘం అధ్యక్షులు కమూటం వీరస్వామి, జిల్లా యూత్ నాయకులు ఉబ్బని మధు, మండల యూత్ అధ్యక్షులు ఉబ్బని నవీన్, నాయకులు ఉబ్బని వెంకటేశం, ఉబ్బని ఉప్పలయ్య, బల్లెం యాదగిరి, చీపురు సారయ్య, పంజా సురేష్ తదితరులు పాల్గొన్నారు.



సామ్రాజ్యవాద,పెట్టుబడిదారికి వ్యతిరేకంగా సాంస్కృతిక ఉద్యమం నిర్మాణం

నవతెలంగాణ-నర్సంపేట

సామ్రాజ్యవాద, పెట్టుబడిదారి విధానాలకు వ్యతిరేకంగా సాంస్కృతిక ఉద్యమాన్ని నిర్మాణం చేయాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమొక్రసీ రాష్ట్ర నాయకులు కే.గోవర్ధన్ అన్నారు. ఆదివారం పట్టణంలోని సిటిజన్ క్లబ్‌లోని రాయల రమేష్ నగర్‌లో అరుణోదయ సాంస్కృతిక సమైక్య రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సమైక్య రాష్ట్ర అధ్యక్షులు పీ.వేణు అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య వక్తలుగా గోవర్ధన్ మాట్లాడారు. విప్లవ సాంస్కృతిక ఉద్యమం కోసం పోరాడి అమరులైయ్యారన్నారు. దేశంలో పెరుగుతున్న హిందు బ్రాహ్మనిజం, ఫాసిస్టు, భూస్వామ్య, సంస్కృతి పెచ్చురెల్లుతుందన్నారు. దీనికి ప్రత్యమ్నాయంగా శ్రామికవర్గ సంస్కృతి సాహిత్యం, కళలు, సాంస్కృతిక ఉద్యమాలు నిర్మాణం బలోపేతం చేయడమే ముందున్న కర్తవ్యమన్నారు. ఈ కార్యక్రమంలో సమైక్య రాష్ట్ర అధ్యక్షులు చొప్పరి జాలన్న, ఆహ్వాన సంఘం అధ్యక్షులు డాక్టర్ పీ.జగదీశ్వర్, ఏఐకేఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి గౌని ఐలయ్య, ప్రముఖ కవి, రచయిత యోచన, పీవైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలగంటి రాజేందర్, ఐఎఫ్‌టీయు రాష్ట్ర కార్యదర్శి అనురాధ, అరుణోదయ సాంస్కృతిక సమైక్య నాయకులు తారచంద్, శ్రీశైలం, టీపీటీఎఫ్ జిల్లా నాయకులు మహమ్మద్ అలీ, న్యూడెమొక్రసీ నాయకులు బండి కోటేశ్వరావు, తెలంగాణ విద్యావంతుల వేదిక నాయులు సాంబరాతి మల్లేశం, పీడబ్ల్యూ జిల్లా కార్యదర్శి పూలక్క, పీడీఎస్‌యు నాయులు గుర్రం అజయ్, గంగుల దయాకర్, రాచర్ల బాలరాజు, గట్టి కృష్ణ, తిరపతి, పాణి తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు పట్టణంలోని బస్ స్టేషన్ సెంటర్ నుంచి ప్రధాన రహదారిపై అరుణోదయ కళాకారులు గొంగడి, డప్పు వాయిద్యాలతో భారీ ప్రధర్శన చేపట్టారు.

దేవాలయ నిర్మాణానికి సాయం

నవతెలంగాణ-నల్లబెల్లి

మండలంలోని బుచ్చిరెడ్డిపల్లె గ్రామంలో హనుమాన్ దేవాలయ నిర్మాణానికి బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి తన వంతు సహాయంగా గ్రామస్తులకు ఆదివారం ఆర్థిక సహాయం అందించారు. గ్రామంలోని హనుమాన్ దేవాలయం ఆర్థిక సమస్యలతో పూర్తి దశలో నిర్మాణం జరగలేదని తెలుసుకున్న ప్రతాప్‌రెడ్డి ఆలయ నిర్మాణానికి రూ.20వేల విలువగల ఇటుకలు, సిమెంటు బస్తాలను అందించారు. ఆలయం చుట్టుపక్కల పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో బుద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి, తడుక వినయ్, పెరమళ్ళ కోటి, రవీందర్, రవి, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాలలో మంత్రి ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని బయ్యక్కపేట ప్రభుత్వ బాలుర ఆశ్రమ పాఠశాలను ఆదివారం పంచాయతీరాజ్ మంత్రి సీతక్క ఆకస్మితంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు వంట వండుతుండగా అక్కడికి వెళ్లి, వంట పదార్థాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కాసేపు వాలిబాల్ ఆట ఆడారు. వారితో కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తుంది అని, ప్రతి ఒక్క విద్యార్థి ఉన్నతమైన చదువులు చదివి, మీ తల్లీ తండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. విద్యార్థులకు మంచి పౌష్టికాహారం అందించాలని, వంట వారు పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మన్ బాణోత్ రవి చందర్ కాంగ్రెస్ పార్టీ మండల



అధ్యక్షులు బొల్లు దేవేందర్, రాష్ట్ర, జిల్లా, బ్లాక్ మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గౌరీ కుటుంబానికి సీతక్క పరామర్శ

నవతెలంగాణ-తాడ్వాయి

ఇటీవల అనారోగ్యంతో బయ్యక్కపేట గ్రామానికి చెందిన మంత్రి సీతక్క చిన్ననాటి స్నేహితురాలు ఏఎన్ఎం మహిపతి గౌరీ, వారి సోదరుడు చందా శేషగిరి ఇద్దరు వారం రోజుల తేడాతో మృతి చెందడంతో వారి కుటుంబాలను ఆదివారం పంచాయతీరాజ్ శాఖ మంత్రి డాక్టర్ సీతక్క సందర్శించి వారి కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సహాయం అందించారు. సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ చిన్న నాటి స్నేహితురాలు మైపతి గౌరి మరణం నన్ను ఎంతగానో భాదించిందని భావోద్వేగం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బాణోత్ రవి చందర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బొల్లు దేవేందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, మాజీ సర్పంచ్ ముజాఫర్ హుస్సేన్, రాష్ట్ర, జిల్లా



బ్లాక్ మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ కోసం కృషి చేసిన కార్యకర్తలకే కమిటీల్లో చోటు

రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

నవతెలంగాణ-మల్హర్‌రావు

కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడుతూ, అహర్నిశలు కృషి చేస్తున్న వారికి ఇందిరమ్మ కమిటీల నియామకాల్లో చోటు కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ఐటి,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీదర్‌బాబు కాగ్రెస్ నాయకులను ఆదేశించారు. ఆదివారం మంథని నియోజకవర్గంలోని అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులతో సమావేశమై మాట్లాడారు పార్టీ పదవుల్లో ఉన్న వారిని, మాజీ ప్రజాప్రతినిధులను, స్థానిక సంస్థల్లో పోటీ చేసే ఆలోచన ఉన్న వారిని పక్కన పెట్టాలన్నారు. మంథని నియోజకవర్గంలో ఇంటి స్థలం ఉండి ఇల్లు లేని పేదలకు త్వరలో నియోజక వర్గానికి సుమారు 4,000 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి పేదల సొంత ఇంటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టినట్లుగా తెలిపారు. ఇది ఇలా ఉండగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక బాధ్యత ఇందిరమ్మ కమిటీల, గ్రామ ప్రత్యేక అధికారి, కార్యదర్శి, ఇద్దరు మహిళా సంఘాల సభ్యుల తోపాటు మరో ముగ్గురికి ఈ కమిటీలో చోటు కల్పించనున్నారు. మంథని నియోజకవర్గంలో ఇందిరమ్మ కమిటీల నియామకాలపై మంత్రి శ్రీధర్‌బాబు ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. ఇందులో భాగంగానే హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో మంథని నియోజకవర్గలోని కాంగ్రెస్ పార్టీ బ్లాక్, మండల పార్టీ అధ్యక్షులతో మంత్రి శ్రీధర్‌బాబు ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించినట్లుగా తెలుస్తుంది. ఇందిరమ్మ కమిటీల నియామక బాధ్యత మండల పార్టీ అధ్యక్షులదేనని..మండల పార్టీ అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ లు, మాజీ ప్రజా ప్రతినిధులు ఇందిరమ్మ కమిటీలో సభ్యులుగా నియమించవద్దని ఒకవేళ నియమిస్తే వాటిని రద్దు చేసి మళ్ళీ కొత్త కమిటీలను నియమించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, మహదేవ్‌పూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు,రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొడ్డ బాపు, తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-మహదేవపూర్

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మహా ముత్తారం మండలం రేగులగూడెం గ్రామ మాజీ సర్పంచ్ భూసి దేవేందర్‌రెడ్డి కుటుంబ సభ్యులను ఆదివారం కాంగ్రెస్ నాయకులు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పక్కల సడవలి, జిల్లా ఉపాధ్యక్షుడు గంట దేవేందర్ రెడ్డి, మండల పార్టీ యూత్ అధ్యక్షుడు జాటోత్ వంశీరాజ్, నర్సింగాపూర్ గ్రామ, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ జనరల్



సెక్రెటరీ మోత్కూరు రవి, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కొండ గొర్ల అశోక్,, యువజన కాంగ్రెస్ నాయకులు మారుపాక రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

నేడు నీటి సరఫరా బంద్

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ వాల్ మార్ట్ ప్రాంతంలో ప్రధాన పైప్ లైన్ కు ఏర్పడ్డ లీకేజీకి మరమ్మత్తు పనులు కొనసాగు తున్నందున అట్టి పరిధిలోని ప్రాంతాలైన శివనగర్ ఆర్ఎస్ నగర్ ఎంఎస్ నగర్ చింతల్ మిల్స్ కాల నీ శాక రాశి కుంట ఎన్ఎస్ నగర్ ప్రాంతాలలో నేడు (సోమవారం) నీటి సరఫరా ఉండదని ఆయా ప్రాంత వాసులు గమనించి సహకరించాలని బల్దియా ఈఈ శ్రీరామోజు శ్రీనివాస్ నేడోక ప్రకటనలో తెలిపారు.



ఉద్యమకారుల మండల ఫోరం ఎన్నిక

నవతెలంగాణ-రాయపర్తి

తెలంగాణ ఉద్యమకారుల మండల ఫోరంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం మండల కేంద్రంలోని అంగడి ప్రాంగణంలో తెలంగాణ ఉద్యమకారులు ఏర్పాటు చేసుకున్న సమావేశానికి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు నందగిరి రంజిత్ కుమార్, మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు రాలుబోతు జ్యోతి రెడ్డి ఆధ్వర్యంలో ఫోరంను ఎన్నుకోగా మండల అధ్యక్షుడిగా ఎనగందుల శ్యాంసుందర్, ఉపాధ్యక్షుడిగా హాపవత్ పంతులు నాయక్, ఎండీ గుంషావలి, ప్రధాన కార్యదర్శి నాగమాండ్ల భాస్కర్, సహాయ కార్యదర్శి వెంకన్న, సంతోష్ నాయక్, కోశాధికారి చిలుముల్ల యాకయ్యను ఎన్నుకొన్నారు. సలహాదారులుగా రామ్మోహన చారి, ఎండి నాయిమ్, ప్రచార కార్యదర్శి మంద యాకుబ్ రెడ్డిని నియమించారు. కార్యవర్గ సభ్యులుగా కునుసోత్ నంద్యా నాయక్, బొయ్య కొమురయ్య, బోడపట్ల నారాయణ, గోలి చంద్రారెడ్డి, వలబోజు హరిప్రసాద్, పొలినేని శ్యామ్ రావు, లక్ష్మణ్ ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు సాంచారి సమ్మరావు, జిల్లా నాయకురాలు వంటలక్క తదితరులు పాల్గొన్నారు.



మృతుని కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ సమీపంలోని ఎన్టీఆర్ నగర్ కాలనీకి చెందిన అట్ల చంద్రమౌళి (70) అనే వృద్ధుడు అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం చంద్రమౌళి మతదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కార్యక్రమంలో 14వ డివిజన్ కార్పొరేటర్ తూర్పుటి సులోచన సారయ్య డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ సీనియర్ నాయకుడు అడుప మహేష్ ఎన్టీఆర్ నగర్ అధ్యక్షుడు ఈర్ల రాజేందర్ నాయకులు ఆర్మూర్ కుమార్, ఓర్సు అంజయ్య, ఉబిది సారంగం, తదితరులు పాల్గొన్నారు.